నిజం చెప్తుతాం
Nijam Cheputham
తెలుగు దినపత్రిక
నిజం News Voice of Truth
సూర్యాపేట | బుధవారం | 02-04-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక: 36 | పేజీలు: 4 | వెల: రూ.1/-


### గోదారి గట్టు మీద రామచిలుకవే..

విక్టరీ వెంకటేశ్ తాజా బ్లాక్ బస్టర్ 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాలో గోదారి గట్టు మీద రామ చిలుకవే పాట ఎంత హిట్టయ్యిందో తెలిసిందే. చాలా ఏళ్ల తర్వాత మళ్లీ మైక్ పట్టుకున్న రమణ గోగుల ఈ పాటతో తన మార్క్ చూపించారు. మూవీ ట్రైలర్ విడుదలైన నాటి నుంచి ఈ పాటపై రీల్స్ చేస్తూ నెటిజన్లు వైరల్ చేశారు. సోషల్ మీడియాలో ఈ పాట ఇప్పటికీ ట్రెండింగ్ లోనే ఉంది.



గచ్చిబౌలి ప్రాంతంలోని 400 ఎకరాలు

# ప్రభుత్వం భూమి

- యూనివర్సిటీ కి చెందిన ఇంచు భూమిని కూడా ప్రభుత్వం గుంజుకోలేదు
- గత పాలకులు ఈ స్థలాన్ని కాపాడే విషయాన్ని గాలికొదిలేశారు
- అబద్ధాల మీదే బతుకుతున్న రాజకీయ పార్టీలు దుష్ప్రచారం చేస్తున్నాయని ఆగ్రహం
- ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో ఉన్న భూములను ఈ ప్రభుత్వం వెనక్కి తెచ్చిందని వెల్లడ
- మీడియా సమావేశంలో వెల్లడించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

400 ఎకరాలు కాపాడి ఉద్యోగ, ఉపాధి కల్పించేలా కార్యాచరణను రూపొందించాం

2

హైదరాబాద్,ఏప్రిల్1,(హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం (హెచ్‌సీయూ) నుంచి భూములను లాక్కొని రాష్ట్ర ప్రభుత్వం అక్కడ ఏవో వెంచర్లు, ప్లాట్లు వేసి అమ్ముకునేందుకు ప్రయత్నాలు చేస్తోందని కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సచివాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, అబద్ధాల మీదే బతుకుతున్న కొన్ని రాజకీయ పార్టీలు కంచ గచ్చిబౌలి ప్రాంతంలోని 400 ఎకరాల భూముల వ్యవహారంలో దుష్ప్రచారం చేస్తున్నాయన్నారు.ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో ఉన్న ప్రభుత్వ భూములను వెనక్కి తెచ్చుకోవాలని గత పదేళ్లు పాలించిన బీఆర్ఎస్ ప్రయత్నాలు చేయలేదని ఆయన ఆరోపించారు. తాము అధికారంలోకి వచ్చాక ఆ భూములు వెనక్కి తెచ్చామని అన్నారు. ఈ 400 ఎకరాలు విశ్వవిద్యాలయం పరిధిలోనే ఉందని హెచ్‌సీయూ భావించిందని, కానీ ఉమ్మడి రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ హయాంలో ఆ భూమిని ప్రభుత్వం తీసుకొని, ప్రైవేటు సంస్థకు బదలాయించిందని తెలిపారు. బదులుగా విశ్వవిద్యాలయాన్ని ఆనుకొని ఉన్న 397 ఎకరాలను హెచ్‌సీయూకు కేటాయించారని తెలిపారు. ఇందుకు సంబంధించి రెవెన్యూ రికార్డులు, యాజమాన్యాలు చేసిన సంతకాలతో ఆధారాలు ఉన్నాయని తెలిపారు.తెలంగాణ ప్రజలకు, విశ్వవిద్యాలయ విద్యార్థులకు ఈ విషయం తెలియాల్సి ఉందని ఆయన అన్నారు. కొన్ని రాజకీయ పార్టీలు కావాలని దుష్ప్రచారం చేస్తూ ప్రజలను, విద్యార్థులను తప్పుదోవ పట్టిస్తున్నాయని ఆరోపించారు.ప్రైవేటు సంస్థకు ఇచ్చిన భూముల కేటాయింపును 2006లో నాటి ప్రభుత్వం రద్దు చేసిందని తెలిపారు. దీనిపై ఆ ప్రైవేటు సంస్థ హైకోర్టుకు వెళ్లిందని, కానీ అది ప్రజల ఆస్తి కాబట్టి నాటి నుంచి పోరాడుతూ వస్తున్నామని అన్నారు.

## నేడు లోక్ సభ ముందుకు

# వక్ఫ్ చట్ట సవరణ బిల్లు..

- వక్ఫ్ చట్ట సవరణ బిల్లుకు టీడీపీ మద్దతు
- తమ ఎంపీలందరూ సభలోనే ఉండాలని విప్ జారీ చేసిన టీడీపీ
- 3 లైన్ల విప్ జారీ చేసిన టీడీపీ చీఫ్ విప్ హరీశ్ బాలయోగి





## హెచ్‌సీఏ, సన్ రైజర్స్

# వివాదం ముగిసింది

- మంగళవారం నాడు భేటీ అయిన హెచ్‌సీఏ, ఎస్ఆర్‌హెచ్ ప్రతినిధులు
- ఒప్పందం ప్రకారం 10 శాతం టిక్కెట్లు ఇస్తామన్న సన్ రైజర్స్ హైదరాబాద్
- టిక్కెట్ల కేటాయింపు యథావిధిగా కొనసాగుతుందని ఎస్ఆర్‌హెచ్ సీఈవో హామీ

హైదరాబాద్,ఏప్రిల్1, హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ), సన్ రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్) మధ్య ఉప్పల్ స్టేడియం కాంప్లిమెంటరీ టిక్కెట్ల వివాదం సద్దుమణిగింది. ఇరువైపుల ప్రతినిధులు మంగళవారం నాడు సమావేశమయ్యారు. ఒప్పందం ప్రకారం 10 శాతం టిక్కెట్లు కేటాయిస్తామని సన్ రైజర్స్ హైదరాబాద్ స్పష్టం చేసింది.గతంలో మాదిరిగానే అన్ని కేటగిరీల్లో పాసులు ఇవ్వాలని హెచ్‌సీఏ కోరింది. సన్ రైజర్స్ హైదరాబాద్ సీఈవో షణ్ముగంతో ఇరువర్గాల ప్రతినిధులు టెలిఫోన్‌లో సంభాషించారు. టిక్కెట్ల కేటాయింపు యథావిధిగా కొనసాగుతుందని ఆయన హామీ




ఇచ్చారు. దీంతో టిక్కెట్ల వివాదానికి ముగింపు పలికినట్లయింది.

## కాంగ్రెస్ పాలన చాలా

# వింతగా ఉంది


- రజతోత్సవ సభకు జనం ఆతృతతో ఎదురు చూస్తున్నారన్న కేసీఆర్
- బహిరంగ సభకు ప్రజలు స్వచ్ఛందంగా తరలి వస్తారని వ్యాఖ్య
- ఎల్కతుర్తిలో బహిరంగ సభకు భూమి పూజ చేయనున్నట్లు వెల్లడి



హైదరాబాద్,ఏప్రిల్1,(కాంగ్రెస్ పాలన విచిత్రంగా ఉందని మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కె.చంద్రశేఖర రావు అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పార్టీ నేతలతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, బీఆర్ఎస్ రజతోత్సవ సభ కోసం ప్రజలు ఆతృతగా ఎదురు చూస్తున్నారని తెలిపారు. పార్టీ బహిరంగ సభకు ప్రజలు స్వచ్ఛందంగా తరలివస్తారని చెప్పారు.రేపు మధ్యాహ్నం ఒంటి గంటకు ఎల్కతుర్తిలో బహిరంగ సభకు భూమి పూజ చేయనున్నట్లు ఆయన తెలిపారు. సభకు వచ్చే జనానికి అనుగుణంగా విస్తృత ఏర్పాట్లు చేయాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. మార్పు కోరుకున్న రైతుల కళ్లల్లో కన్నీళ్లు మిగిలాయని ఆయన అన్నారు.

# లక్నోపై అలవోకగా గెలిచిన పంజాబ్ కింగ్స్

- ఐపీఎల్ లో పంజాబ్ కింగ్స్ ఐ లక్నో సూపర్ జెయింట్స్
- 8 వికెట్ల తేడాతో గెలిచిన పంజాబ్
- అదరగొట్టిన ప్రభ్ సిమ్రన్ సింగ్
- పంజాబ్ కు వరుసగా రెండో విజయం






రూ. 1.96 లక్షల కోట్లు

# మార్చిలో జీఎస్టీ వసూళ్లు

- గత ఏడాది కంటే 9.9 శాతం అధికం
- మహారాష్ట్రకు అగ్రస్థానం... అట్టడుగున బీహార్

న్యూఢిల్లీ,ఏప్రిల్1,( దేశ ఆర్థిక వ్యవస్థకు ఊతమిచ్చేలా వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) వసూళ్లు భారీగా పెరిగాయి. మార్చి నెలలో జీఎస్టీ వసూళ్లు రూ. 1.96 లక్షల కోట్లకు చేరాయి. ఇది గత ఏడాది ఇదే నెలతో పోలిస్తే 9.9 శాతం అధికం. ఈ ఏడాది ఫిబ్రవరిలో నమోదైన రూ. 1.84 లక్షల కోట్ల ఆదాయంతో పోలిస్తే మార్చిలో జీఎస్టీ వసూళ్లు 6.8 శాతం ఎక్కువ. మార్చి నెలలో స్థూల జీఎస్టీ ఆదాయంలో కేంద్ర జీఎస్టీ రూ. 38,100 కోట్లు, రాష్ట్ర జీఎస్టీ రూ. 49,900 కోట్లు, ఇంటిగ్రేటెడ్ జీఎస్టీ రూ. 95,900 కోట్లు, కాంపెన్సేషన్ సెస్ రూ. 12,300 కోట్లుగా ఉన్నాయి.

## తెలంగాణలో ఐదు రోజుల పాటు

# తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు

- ఉత్తర, పశ్చిమ తెలంగాణ జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని వెల్లడి
- ఉరుములు, మెరుపులతో కూడిన వడగండ్ల వాన కురుస్తుందన్న వాతావరణ కేంద్రం
- గరిష్ఠ ఉష్ణోగ్రతలు 2 నుంచి 4 డిగ్రీలు తక్కువగా నమోదు కావొచ్చని తెలిపిన అధికారి



తెలంగాణ రాష్ట్రంలో ఐదు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. భూఉపరితలం వేడెక్కడం, ద్రోణి ప్రభావం కారణంగా తెలంగాణలో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది.రేపటి నుంచి రెండు రోజుల పాటు ఉత్తర, పశ్చిమ తెలంగాణ జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వడగండ్ల వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారి ధర్మరాజు తెలిపారు. వర్షాల కారణంగా రాష్ట్రంలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 2 నుంచి 4 డిగ్రీల వరకు తగ్గే అవకాశం ఉందని ఆయన చెప్పారుఆదిలాబాద్, కొమురం భీమ్ ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, మెదక్, కామారెడ్డి, జగిత్యాల

# ఏటీఎం కార్డు సైజులో రేషన్ కార్డులు..

- కొత్త రకం రేషన్ కార్డులు ఇవ్వనున్న ఏపీ ప్రభుత్వం
- ఈ-కేవైసీ పూర్తయ్యాక కొత్త రేషన్ కార్డులు ఇస్తామన్న మంత్రి నాదెండ్ల
- నేటి నుంచి దీపం-2 రెండో విడత సిలిండర్ బుకింగ్

అమరావతి,ఏప్రిల్1 రేషన్ కార్డులపై ఏపీలోని కూటమి ప్రభుత్వం వినూత్న నిర్ణయం తీసుకుంది. ఇకపై రేషన్ కార్డులు ఏటీఎం కార్డు సైజులోనే వస్తాయని రాష్ట్ర ఆహారం, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. మే నెల నుంచి ఈ కొత్త రకం రేషన్ కార్డులు జారీ చేస్తామని చెప్పారు. ఈ-కేవైసీ పూర్తయ్యాక కొత్త రేషన్ కార్డులు జారీ ఉంటుందని తెలిపారు.




నేటి నుంచి దీపం-2 రెండో విడత సిలిండర్ బుకింగ్దీపం-2 పథకంలో ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. నేటి నుంచి దీపం-2 రెండో విడత గ్యాస్ సిలిండర్ బుకింగ్ ప్రారంభమైందని తెలిపారు. కొత్తగా 2 లక్షల మంది గ్యాస్ కనెక్షన్లు తీసుకున్నారని గ్యాస్ కంపెనీలు చెప్పాయని వివరించారు. జూన్ నుంచి మధ్యాహ్న భోజన పథకానికి సన్న బియ్యంజూన్ నుంచి మధ్యాహ్న భోజన పథకానికి సన్న బియ్యం సరఫరా చేస్తామని తెలిపారు. ఎండీయూల కొనుగోలు పెద్ద కుంభకోణమని, దీనిపై విచారణ జరుగుతోందని చెప్పారు. ఖరీఫ్ లో 35.93 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని మంత్రి నాదెండ్ల వెల్లడించారు.

## మాటిచ్చి మోసం చేయడం సీఎంకు

# అలవాటుగా మారింది

- సీఎం రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటితే... అడుగు గడప దాటడం లేదు
- 'ఎక్స్' వేదికగా రుణమాఫీ, రైతు భరోసాలపై సీఎంను నిలదీసిన బీఆర్ఎస్ నేత
- డేట్లు, డెడ్ లైన్లు మారుతున్నాయి తప్పితే రైతులకు ఇచ్చిన హామీలు మాత్రం నెరవేరడం లేదని ఫైర్

సీఎం రేవంత్ రెడ్డి మాటలు ఘనంగా ఉంటే, చేతలు హీనంగా ఉన్నాయన్న హరీశ్ రావు



హైదరాబాద్,ఏప్రిల్1,( సీఎం రేవంత్ రెడ్డిపై సోషల్ మీడియా వేదికగా బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర విమర్శలు గుప్పించారు. ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కడం, మాటిచ్చి మోసం చేయడం, నాలుక మడతేయడం రేవంత్ రెడ్డికి అలవాటుగా మారిందని దుయ్యబట్టారు. ఈ మేరకు 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా రుణమాఫీ, రైతు భరోసాలపై సీఎంను నిలదీస్తూ హరీశ్ రావు పోస్టు చేశారు."మార్చి 31 కల్లా రైతు భరోసా డబ్బులు రైతులందరి ఖాతాల్లో వేస్తామని జనవరి 26న గొప్పగా ప్రకటించారు. మొన్నటి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లోనూ అదే ముచ్చట చెప్పారు. రేవంత్ రెడ్డి మాటలు ఘనంగా ఉంటే, చేతలు హీనంగా ఉన్నాయి. మాటలు కోటలు దాటితే అడుగు గడప దాటడం లేదు. ముఖ్యమంత్రి మాటలు నమ్మి ఉగాది వేళ ఆశగా ఎదురుచూసిన రైతులకు చేదు అనుభవమే ఎదురైంది. రైతులను ఇంకెన్ని సార్లు మోసం చేస్తావు రేవంత్ రెడ్డి..? దసరాకిస్తమన్నరు, ఇవ్వలేదు. సంక్రాంతికి ఇస్తమన్నరు, ఇవ్వలేదు... ఉగాదికి ఇస్తామని ఊరించారు. రైతుల్ని ఉసూరుమనిపించారు.

# నల్లగొండ ఎస్పీ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా

**- జాబ్ మేళను నిరుద్యోగుల సద్వినియోగం చేసుకోవాలి- డిండి స్టేషన్ హౌస్ ఆఫీసర్- రాజు**



డిండి ఏప్రిల్01, నిజంచెపుతాం:తేదీ 05-04-2025 రోజున సూపరిండెంట్ ఆఫ్ పోలీస్. నల్లగొండ జిల్లా ఆధ్వర్యంలో నల్లగొండ కేంద్రం నందు మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నారని డిండి మండలంలోని నిరుద్యోగులు ఇంటర్, డిగ్రీ/ పోస్ట్ గ్రాడ్యుయేట్, బీటెక్ చేసినటువంటి నిరుద్యోగులు యువతీ యువకులు ఇట్టి జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని డిండి స్టేషన్ హౌస్ ఆఫీసర్ రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి సువర్ణావకాశనీ మండలములోని నిరుద్యోగులు డిగ్రీ, పి.జీ. బి.టెక్ ఉ త్తీర్ణులైన యువతి యువకులకు నల్గొండ పోలీస్ ఎస్పీ ఆధ్వర్యంలో నిర్వహించు మెగా జాబ్ మేళా నల్గొండ ఎస్పీ ఆఫీస్ నందు నిర్వహించబడును కావున ఆసక్తి గల యువతీ యువకులు మీయొక్క ఒరిజినల్ సర్టిఫికెట్ లతో డిండి పోలీస్ స్టేషన్ నందు మీ యొక్క పేర్లు నమోదు చేసుకోవాలని, పేర్లు నమోదు చేసుకున్న అభ్యర్థులకు తేదీ 05-04-2025 రోజున ఉదయం పోలీస్ స్టేషన్ డిండి నుండి నల్లగొండకు తీసుకు వెళ్ళబడునని స్టేషన్ హౌస్ ఆఫీసర్ రాజు తెలిపారు.
వివరాలకు సంప్రదించండి:- పోలీస్ స్టేషన్ డిండి మొబైల్ నెంబర్ 8712675544 లేదా స్టేషన్ హౌస్ ఆఫీసర్ డిండి మొబైల్ నెంబర్ 8712670223.

# రాష్ట్రంలో రాక్షస పాలన

**-పరిపాలన చేతకాక భూములు అమ్మకానికి సిద్ధమైన సీఎం**
**-నిరసన వ్యక్తం చేసిన విద్యార్థులను, బిజెపి నాయకులను అరెస్టు చేయడం సిగ్గుచేటు**
**-బిజెపి మండల అధ్యక్షులు బోల్ల సుదర్శన్**



వలిగొండ ఏప్రిల్ 1 (నిజం చెపుతాం)పాలన చేతగాక ప్రభుత్వ భూములు అమ్మకానికి పెట్టిన సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణలో రాక్షస పాలన కొనసాగిస్తున్నారని బిజెపి మండల అధ్యక్షులు బోళ్ల సుదర్శన్ మంగళవారం పత్రికా ప్రకటనలో మండిపడ్డారు. రాష్ట్రాన్ని పాలించడం చేతగాక ప్రభుత్వ ఆస్తులైనటువంటి యూనివర్సిటీల భూములు, ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాలను అమ్మకానికి పెట్టి ప్రభుత్వమే రియల్ ఎస్టేట్ వ్యాపారులకు ధారాధత్తం చేయడం కోసం హైదరాబాదులోని హెచ్ సి యు యూనివర్సిటీకి సంబంధించిన 400 ఎకరాల భూములను అమ్మకానికి పెట్టిందే కాక, నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులను, బిజెపి ఎమ్మెల్యేలను, బీజేవైఎం నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం సిగ్గుచేటని అన్నారు. ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి ఢిల్లీలో ఒక మాట, రాష్ట్రంలో మరో మాట మాట్లాడడం కాంగ్రెస్ ద్వంద్వ విధానాలకు నిదర్శనం అని ఎద్దేవ చేశారు. రానున్న రోజుల్లో భారతీయ జనతా పార్టీ సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం పైన దాని విధివిధానాల పైన గ్రామ గ్రామాన ప్రజలను చైతన్యవంతులుగా చేసి కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ పాలనను ఎండగట్టడానికి కార్యాచరణ మొదలు పెడతామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# సంస్థాన్ నారాయణపురంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభోత్సవం



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రాష్ట్రంలోని రేషన్ కార్డ్ కలిగిన ప్రతి ఒక్కరికి నెలకు 6 కేజీల చొప్పున సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేయడం నిజమైన లబ్ధిదారులకు న్యాయం జరుగుతుందని నల్గొండ జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మంగళవారం రోజు సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలో రేషన్ షాప్ లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని అయన ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్రంలోని కార్డుదారులకు సన్నాబియ్యం కార్యక్రమం పంపిని చేస్తుందని ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట నిల పెట్టుకొని కొన్ని వేల కుటుంబాలలో పేదలకు అన్నం పెడుతున్నారని తెలిపారు.ముఖ్యంగా మునుగోడు నియోజకవర్గం లో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి రేపు జరిగే మంత్రివర్గ విస్తరణ లో మంత్రి పదవి ఖాయమని నియోజకవర్గ తాగు,సాగునీ,అన్ని రంగాలలో మంత్రి గా ముందుకు తీసుకెళ్తాడని తెలిపారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి,నారాయణపూర్ తాసిల్దార్ కృష్ణ,నారాయణపురం మండలం మాజీ ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ జక్కిడి జంగారెడ్డి,మాజీ జెడ్పీటిసి వీరుమల భానుమతి వెంకటేష్ గౌడ్,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ,జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి ఏపూరి సతీష్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీను నాయక్,గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రారెడ్డి,ఉప్పల లింగస్వామి,దోనూరు జైపాల్ రెడ్డి,మునగాల రమణారెడ్డి,జక్కలి ఐలయ్య,నోముల మాధవరెడ్డి,కొన్ రెడ్డి నరసింహ్మ,రేషన్ డీలర్లు మహేశ్వరం స్వామి,యాదయ్య,చిలుకూరి శ్రీనివాస్,కాంగ్రెస్ నాయకులు, తదితరులు,పాల్గొన్నారు.

# సన్నబియ్యం పంపిణీ దేశంలోనే చారిత్రాత్మక నిర్ణయం

**-పేదల కడుపు నింపేందుకే సన్న బియ్యం పంపిణీ**
**-యాదగిరిగుట్టలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభించిన.. మంత్రి కోమటిరెడ్డి**
**- ప్రజా పాలనలో అందరికీ ఆహార భద్రత ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య**







యాదగిరిగుట్ట, ఏప్రిల్ 1(నిజంచెపుతాం) పేదలు కడుపునిండా భోజనం చేసేందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి వ్యక్తికి 6 కిలోల సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని,రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం యాదగిరిగుట్ట పట్టణంలో కేంద్రంలో లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాల్ లో ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, జిల్లా కలెక్టర్ హనుమంతరావు తొ కలసి ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ఆలేరు నియజకవర్గం నుండి పెద్ద ఎత్తున్న మహిళలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి,ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి ప్రభుత్వం 2వేల 858 కోట్లు ఖర్చు చేసి ప్రతి ఒక్క పేద కుటుంబానికి ప్రతి మనిషికి ఆరు కిలోల చొప్పున ప్రతి ఒకరికి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందని, మహిళల ను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ ఉ ద్దేశమని,ప్రభుత్వం ఏ సంక్షేమ పథకం ప్రారంభించిన ముఖ్యంగా ముందుగా మహిళలకు ప్రాధాన్యం ఇస్తుందని, అందులో భాగంగా మొదటిగా మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు, ప్రతి ఒక్క కుటుంబానికి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీలు ద్వారా ప్రతి ఒక్క అర్హులకు సంక్షేమ పథకాలు అందించడం జరిగిందని, ప్రతి ఒక్క కుటుంబానికి 500 కే గ్యాస్ ఇవ్వడం జరుగుతుందని, ప్రతి ఒక్క అర్హులైన పేద కుటుంబానికి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు అందిస్తున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అనేక సంక్షేమ పథకాలు అమలు చేశామని, ఆలేరు నియోజకవర్గంలో 120 చెరువులు నింపి పంటలు సమృద్ధిగా పండించుకున్నామని అన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలు అనేది ప్రభుత్వ లక్ష్యమని, దానికనుగుణంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి, అదనపు కలెక్టర్ వీరారెడ్డి, ఆర్డీవో కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య, మదర్ డైరీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి,నాయకులు బీర్ల శంకర్, బుడిగే పెంటయ్య గౌడ్, కానుగు బాలరాజు,నెమిల మహేందర్ గౌడ్, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బల్ల యాదేశ్ నేత తదితరులు పాల్గొన్నారు.

# రేపటి నుంచి జరిగే డిగ్రీ ప్రాక్టికల్ పరీక్షల బహిష్కరణ

**- మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఫైనాన్స్ సెక్రటరీ దరిపల్లి ప్రవీణ్ కుమార్**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఏప్రిల్ 01(నిజం చెపుతాం)తెలంగాణ వ్యాప్తంగా ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలకు ప్రభుత్వం చెల్లించాల్సిన పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 2 నుంచి జరిగే డిగ్రీ సెమిస్టర్ ప్రాక్టికల్ పరీక్షలను బహిష్కరిస్తున్నట్లు తెలంగాణ అఫ్లియేటెడ్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల మేనేజ్‌మెంట్ ఎంజీయూ చాప్టర్ ఫైనాన్స్ సెక్రటరీ శ్రీ సాయి కృప డిగ్రీ అండ్ పీజీ కళాశాలల విద్యా సంస్థల చైర్మన్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ రేపటి నుంచి జరిగే డిగ్రీ ప్రాక్టికల్ పరీక్షల బహిష్కరణ యాదాద్రి భువనగిరి విద్యా విభాగం తెలంగాణ వ్యాప్తంగా ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలకు ప్రభుత్వం చెల్లించాల్సిన పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 2 నుంచి జరిగే డిగ్రీ సెమిస్టర్ ప్రాక్టికల్ పరీక్షలను బహిష్కరిస్తున్నట్లు తెలంగాణ అఫ్లియేటెడ్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల మేనేజ్‌మెంట్ ఎంజీయూ చాప్టర్ శ్రీ సాయి కృప డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో చైర్మన్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని శ్రీ సాయి కృప డిగ్రీ అండ్ పీజీ కళాశాల ఎదుట మంగళవారం ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఫైనాన్స్ సెక్రటరీ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. గతేడాది అక్టోబర్ నుంచి దశలవారీగా తెలంగాణ అఫ్లియేటెడ్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల మేనేజ్‌మెంట్ ఆందోళన చేస్తున్నట్లు చెప్పారు. గత నెల 16న ఎంజీయూ వీసీకి,23న నల్లగొండ ఆర్డీఓకు వేర్వేరుగా ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని, లేనిపక్షంలో త్వరలో జరగబోయే ప్రాక్టికల్ థియరీ పరీక్షలను బహిష్కరిస్తామని వినతి పత్రాలను అందజేసినట్లు తెలిపారు. ప్రభుత్వం స్పందించకపోవడంతో పరీక్షల బహిష్కరణప్రభుత్వం,అధికారులు స్పందించకపోవడంతో ఏప్రిల్ 2 నుంచి జరిగే డిగ్రీ సెమిస్టర్ ప్రాక్టికల్ పరీక్షలను బహిష్కరిస్తున్నట్లు మాత్మ గాంధీ యూనివర్సిటీ ఫైనాన్స్ సెక్రటరీ దరిపల్లి ప్రవీణ్ కుమార్ తెలిపారు.ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉపకార వేతనాలు విడుదల చేయకపోవడంతో కళాశాలల యాజమాన్యాలు గత నాలుగు సంవత్సరాలుగా అప్పుల ఊబిలో కూరుకుపోయినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా ఈ నిర్ణయానికి యాజమాన్యాలు సిద్ధమైనట్లు వెల్లడించారు. విద్యార్థుల నుంచి ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా ఉచితంగా నాలుగేళ్లుగా విద్య అందిస్తున్నట్లు చెప్పారు. దీంతో అధ్యాపకుల జీతాలు, భవనాల రెట్లు,కరెంట్ బిల్లులు,మున్సిపల్ ట్యాక్స్‌లు,యూనివర్సిటీ వివిధ ఫీజులను అప్పులు చేసి చెల్లించినట్లు తెలిపారు. ఇప్పటికే లక్షల రూపాయల అప్పులు అయ్యాయని,ఇక అప్పుచేసి జీతాలు ఇచ్చే పరిస్థితి కూడా లేకపోవడంతోనే చేసేదేమి లేక ఈ నిర్ణయానికి వచ్చినట్లు తెలిపారు. ఆరు నెలలుగా వేతనాలు లేవు యాదాద్రి భువనగిరి జిల్లా మరియు ఎంజీయూ పరిధిలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకులకు గత ఆరు నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదని అధ్యాపకులు



ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ లెక్చరర్స్ ఫోరం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఎంజీయూ అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ వై.ప్రశాంతి, మాజీ ఓఎస్డీ ప్రొఫెసర్ కొప్పుల అంజిరెడ్డిని కలిసి అధ్యాపకులు తమ గోడు వెలిబుచ్చారు. వేతనాలు ఇవ్వడం లేదు కాబట్టి ఏప్రిల్ 2 నుంచి జరిగే డిగ్రీ ప్రాక్టికల్ పరీక్షలను బహిష్కరిస్తున్నట్లు తెలంగాణ లెక్చరర్ ఫోరం రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ కొడిమల కృష్ణయ్య,యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ లెక్చరర్ ఫోరం అధ్యక్షుడు యాకుబ్ బాబా తెలిపారు. తక్షణమే ప్రభుత్వం, అధికారులు స్పందించి ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేసి పేద విద్యార్థులను, అధ్యాపకులను ఆదుకోవాలని విన్నవించారు. వినతిపత్రం అందజేసిన వారిలో పలు డిగ్రీ అండ్ పీజీ కళాశాలల అధ్యాపకులు ఉన్నారురేపటి నుంచి జరిగే డిగ్రీ ప్రాక్టికల్ పరీక్షల బహిష్కరణ అని తెలంగాణ లెక్చరర్స్ ఫోరం ఉమ్మడిగా నిర్ణయం తీసుకొని తెలియజేశారు.

# రేవంత్ రెడ్డి ప్రభుత్వం నియంతృత్వ విధానాలను మానుకోవాలి

**-హెచ్ సి యు యూనివర్సిటీ భూములను వేలం వేసే చర్యలను ఉపసంహరించుకోవాలి...**
**-సిపిఎం, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు అక్రమ అరెస్టులను ఖండించండి**

వలిగొండ ఏప్రిల్ 1 (నిజం చెపుతాం)రేవంత్ రెడ్డి ప్రభుత్వం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల ఆక్రమణ పై అనుసరిస్తున్న నియంతృత్వ విధానాలు మానుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి హెచ్చరించారు. హెచ్ సి యు భూముల పరిరక్షణ కోసం పోరాడుతున్న ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, సిపిఎం నాయకుల అక్రమ అరెస్టులను ప్రజలందరూ ఖండించాలని అయన కోరారు. మంగళవారం సిపిఎం రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల సంరక్షణ కోసం నిర్వహించబోయే ధర్నాకు ముందస్తుగా వలిగొండ ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, సిపిఎం నాయకుల అక్రమ అరెస్టు సందర్భంగా ప్రభుత్వ విధానాలను తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకవైపు ప్రజా ప్రభుత్వమని గొప్పలు చెప్పుకునే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల విషయంలో నియంతృత్వంతో అప్రజాస్వామిక చర్యలకు పాల్పడుతుందని దీని పర్యవసానం ప్రభుత్వం ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు. గత 21 సంవత్సరాల క్రితం అప్పటి ప్రభుత్వం ప్రైవేట్ సంస్థలు ధారాదత్తం చేసిన యూనివర్సిటీ భూములను సుప్రీంకోర్టులో పోరాడి సాధించామని గొప్పలు చెబుతూనే వాటిని తిరిగి కార్పొరేట్ సంస్థలకు కారు చౌకగా వేలం వేసేందుకు కుట్రలు చేస్తుందన్నారు. హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీ ప్రపంచ ప్రసిద్ధిచెందిదని అనేకమంది మేధావులను, శాస్త్రవేత్తలను తయారు చేసేందుకు ఉత్పత్తి కేంద్రంగా ఉన్న యూనివర్సిటీ భూములను కాజేసేందుకు ప్రయత్నం చేస్తుంటే యూనివర్సిటీ విద్యార్థులు ఏరకంగా ఊరుకుంటారని ప్రశ్నించారు. వారి పార్టీ అనుబంధ విద్యార్థి సంఘం ఎన్ ఎస్ యు ఐ ప్రభుత్వ నిర్ణయాలను వ్యతిరేకిస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. హైదరాబాద్ మహానగరానికి ఆక్సిజన్ అందించే ఒక కేంద్రంగా ఉన్న యూనివర్సిటీ అడవులను ధ్వంసం చేయడమేనని యూనివర్సిటీకే కాకుండా హైదరాబాద్ మహానగరానికి ఇది అత్యంత ప్రమాదమని





ఇప్పటికైనా ప్రభుత్వం వెనక్కు తగ్గాలని యూనివర్సిటీ విద్యార్థులపై అక్రమంగా పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం అరెస్టు చేసిన ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, సిపిఎం నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మంగళవారం ముందస్తు అరెస్టు అయినవారిలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు, డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు ధ్యానబోయిన యాదగిరి, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు మైసోళ్ల నరేందర్ లు ఉన్నారు

# ప్రజా పాలనలో ముందస్తు అరెస్టులా..?

**- హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాల భూమిని వేలం వెయ్యొద్దు.**
**- సిపిఎం మండల కార్యదర్శి దూపటి వెంకటేష్.**

ఆలేరు ఏప్రిల్ 1 (నిజం చెపుతాం)హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కి సంబంధించిన 400 ఎకరాల భూమిని వేలం వెయ్యొద్దని పోరాటం నిర్వహిస్తున్న యూనివర్సిటీ విద్యార్థులు విద్యార్థి సంఘ నాయకులను అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధించడం ప్రజాపాలన ప్రభుత్వం ఎట్లవుతదో పాలకులు సమాధానం చెప్పాలని సిపిఎం మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు..?పోలీసుల దాడిలో విద్యార్థి సంఘం నాయకుల తల పగిలిందని,అమ్మాయిల బట్టలు చింపారని రక్తం కారేల గీరడం,దూషించడం అప్రజాస్వామికం అని



అన్నారు.విద్యార్థుల పైన విద్యార్థి సంఘం నాయకులపైన,పోలీసుల నిర్బంధాన్ని పార్టీ నాయకుల ముందస్తు అరెస్టులను తీవ్రంగా ఖండించారు.హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను వేలం వెయ్యొద్దని నిరసన వ్యక్తం చేసిన విద్యార్థి సంఘం నాయకులు ఎర్రం నవీన్ తో పాటు అరెస్టు చేసిన నాయకులను,అలాగే ధర్నా చేస్తారని ముందస్తుగా అరెస్టు చేసిన ఆలేరు మండల నాయకులు గుండ్ల గూడెం మాజీ సర్పంచ్ జూకంటి పౌలు,మండల నాయకులు మిట్ట శంకరయ్య,ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కాసుల నరేష్ లను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాల భూములను వేలం వేయొద్దని పోరాటం చేస్తున్న విద్యార్థి సంఘనాయకులకు విద్యార్థులకు ప్రజాస్వామిక వాదులు,మేధావులు మద్దతు ఇచ్చి భవిష్యత్ తరాల కోసం 400 ఎకరాల సెంట్రల్ యూనివర్సిటీ భూములను రక్షించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు సూదగాని సత్య రాజయ్య,పిక్క గణేష్,నాయకులు గ్యార భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ మొరిగాడి వెంకటేష్ గౌడ్ కు సన్మానం



ఆలేరు ఏప్రిల్ 1 (నిజం చెప్ప్రుతాం)ఆనియా ఇంటర్నేషనల్ కల్చర్ విశ్వవిద్యాలయం వారు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణానికి చెందిన శ్రీ శ్రీ శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం ధర్మకర్త మొరిగాడి వెంకటేష్ గౌడ్ కు ఆధ్యాత్మిక,సామాజిక సేవలను గుర్తించి గౌరవ డాక్టరేట్ పురస్కారం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా మంగళవారం రోజున ఆలేరు పట్టణ పుర ప్రముఖులు మంగ నర్సింహులు ఆధ్వర్యంలో డాక్టర్ మొరిగాడి వెంకటేష్ కు సన్మానం చేయడం జరిగింది.ఈ సన్మాన కార్యక్రమం లో సుదగాని సత్యరాజయ్య,పంతం కృష్ణ,జింకల రామకృష్ణ,దుపటి వెంకటేష్,పులిపలుపుల మహేష్ గౌడ్,శికిలం శ్రీనివాస్,జుకంటి ఉప్పలయ్య,గంగిటి కిష్టయ్య,బింగి సత్యనారాయణ,కొత్వాల్ లక్ష్మణ్,గొట్టిపాముల భాస్కర్,కళ్లెం జితేందర్,సిలివేరు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మత ఛాందస విధానాలను నూరిపోయడం దుర్మార్గమైన చర్య

**-యువతను మోసం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉద్యమిద్దాం**

**-కల్లూరు ధర్మేంద్ర ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి**

వలిగొండ ఏప్రిల్ 1 (నిజం చెపుతాం)యువతకు ఉపాధి అవకాశాలు కల్పించకుండా మత ఛాందస విధానాలను నూరిపోయడం దుర్మార్గమైన చర్య అని అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్)రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర అన్నారు. ఏఐవైఎఫ్ వలిగొండ మండల 4వ మహాసభ స్థానిక శివశక్తి ఫంక్షన్ హాల్ లో మంగళవారం మారోజు నర్సింహా చారి అధ్యక్షతన జరిగింది. ఏఐవైఎఫ్ జెండాను ధర్మేంద్ర ఎగురవేసి, మహాసభను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర మాట్లాడుతూ పాలకులు స్వార్థ, నీచ రాజకీయాలకు తెరలేపారని ధ్వజమెత్తారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదని కానీ ఆ బాధ్యతను మర్చి వికృత మత ఛాందస పోకడలను అనుసరిస్తూ ప్రజల మధ్య విభజన సృష్టించి అశాంతిని నెలకొల్పాలని చూస్తున్నారని, ఈ చర్యలను యువత తిప్పికొట్టాలని నేను ఆయన పిలుపునిచ్చారు. విద్య, ఉపాది హక్కులు పొందడం మన హక్కు అని అన్నారు. దేశంలో ప్రతి సంవత్సరం 10కోట్ల ఉద్యోగాలు ఆవిరైపోతున్నాయని, కానీ కేవలం ప్రతి సంవత్సరం 10లక్షల ఉద్యోగాలు మాత్రమే పుట్టుకొస్తున్నాయని భారతదేశ సెంటర్ ఫర్ ఎంప్లాయిమెంట్ మానిటరింగ్ సంస్థ గణాంకాలు ప్రకటించాయన్నారు. దీనివలన దేశంలో ఆర్థిక సమతుల్యత దెబ్బతింటుందని, పాలకులు ప్రభుత్వ రంగ సంస్థలను మూసివేయడమే ప్రధాన కారణమని అన్నారు. దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను మూసివేసి కార్పొరేట్లకు రెడ్ కార్పెట్ వేయడమే ప్రధాన కారణం అని ఆయన ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా సీపీఐ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు మాట్లాడుతూ ఏఐవైఎఫ్ విద్య, వైద్యం, ఉపాధి హక్కుల కోసం నిరంతరం పోరాటాలు నిర్వహించాలని అన్నారు. వలిగొండ మండలంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని, మూసీనదిని ప్రక్షాళన చేయాలని, పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు, ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అన్ని రకాల వైద్య సేవలు అందించాలని, పరిశ్రమలలో రిజర్వేషన్లు అమలు చేయాలనే డిమాండ్ల సాధన కోసం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు ఎల్లంకి మహేష్, పేరబోయిన మహేందర్ లు మాట్లాడుతూ పాలకుల యువజన వ్యతిరేక విధానాలపై పోరాటాలు నిర్వహిస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బోడ సుదర్శన్, సీపీఐ వలిగొండ మండల కార్యదర్శి పోలేపాక యాదయ్య, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎలగందుల అంజయ్య, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి సలిగంజి వీరస్వామి, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి సుద్దాల సాయి కుమార్, నేతలు మేడి దేవేందర్, బాలగోని రాజు, కందుకూరి వినయ్, గుండెగోని నాగరాజు, సలిగంజి కృష్ణ కుమార్, ప్రదీప్, బొడిగ సుదర్శన్, నార్కెట్పల్లి మత్స్యగిరి, కట్ల యాదగిరిలతో పాటు వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున యువజనులు పాల్గొన్నారు.




# సన్న బియ్యం పంపిణీ కాంగ్రెస్ ప్రజా పాలనకు నిదర్శనం

**- కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు మునగాల రమణారెడ్డి**



సంస్థాన్ నారాయణపురం,ఏప్రిల్ 1,(నిజం చెపుతాం):రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ కాంగ్రెస్ ప్రజా పాలనకు నిదర్శనం అని సంస్థాన్ నారాయణపురం కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు మునగాల రమణా రెడ్డి అన్నారు.ఈ నేపద్యంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పేదల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ప్రజల అబిష్టానికి అనుగుణంగా సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.గతంలో ఆహార భద్రత పథకాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ ప్రభుత్వం చరిత్రలో నిలిచిపోయే విధంగా పాలన సాగిస్తుందని తెలిపారు.మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,ఆదేశానుసారం నియోజకవర్గంలోని ప్రజలందరికీ సన్న బియ్యం చేరువయ్యాయని తెలిపారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,తదితరులు,పాల్గొన్నారు.

# రూ. 10 లక్షల కష్టమ్స్ నిధులతో రోగుల సౌకర్యార్థం హాలు పునరుద్ధరణ

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు)ఏప్రిల్ 1: -కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులు వారు తాలూకా బంధువుల సౌకర్యార్థం కాకినాడ కష్ట మ్స్ శాఖ నిధులతో స్వచ్ఛభారత్ పథకంలో భాగంగా 10 లక్షల రూపాయల వ్యయంతో పునరుద్ధరించబడి, విస్తరించిన వేచి ఉండే హాలును విజయవాడ కస్టమ్స్ కమిషనర్ సాధు నరసింహారెడ్డి మంగళవారం ప్రారంభించారు. కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలోని సుభోజన పథకం పక్కన ఉన్న ఈ హాలు 2024- 25 సంవత్సరంలో స్వచ్ఛ భారత్ మిషన్ ప్రచారంలో భాగంగా నిర్వహిస్తున్న కార్యక్రమాలలో ఈ హాలు పునరుద్ధరణ, పొడిగింపును కాకినాడ కస్టమ్స్ చేపట్టింది. వీటితోపాటు ఆసుపత్రిలో మరుగుదొడ్లకు అవసరమైన 50 తలుపులు కూడా అందించారు. ఈ సందర్భంగా కస్టమ్స్ కమిషనర్ సాధు నరసింహారెడ్డి మాట్లాడుతూ ఇటువంటి మరెన్నో సేవా కార్యక్రమాలు చేపడుతామన్నారు. ప్రజా ప్రయోజనం నిమిత్తం సేవా కార్యక్రమాలు చేయడం పట్ల తన కస్టమ్స్ సిబ్బందిని కమిషనర్ నరసింహారెడ్డి అభినందించారు. కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెంటెంట్ ఎస్ లావణ్య కుమారి మాట్లాడుతూ భోజనశాల ఆధునీకరించడంలో కాకుండా వేచి ఉండు ప్రదేశానికి అవసరమైన సహాయాన్ని కస్టమ్స్ శాఖ అందించడం ఆనందంగా ఉందన్నారు. ఇది ఎంతో ప్రజా ప్రయోజనంగా ఉంటుందని, ఇటువంటి సేవలు చేస్తే పేదలకు ఎంతో మేలు జరుగుతుందని లావణ్య కుమారి చెప్పారు. ఈ కార్యక్రమంలో కస్టమ్స్ అదనపు కమిషనర్ వై రామకృష్ణ రాజు యాదవ్, అసిస్టెంట్ కమిషనర్ బి మహేష్ బాబు, సిపిడి సూపరింటెండెంట్ వి రంగారావు, ప్రివెన్టీవ్ సూపరింటెండెంట్ కే రమేష్, ఆసుపత్రి అదనపు సూపరింటెండెంట్ డాక్టర్ ఎంపీఆర్ విఠల్, హెచ్వోడి శ్రీనివాస్ వివిధ విభాగాలకు చెందిన వైద్యులు, ఆసుపత్రి, కస్టమ్స్ సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాకినాడ పోర్ట్ నుండి నౌక ద్వారా ఫిలీప్పీన్స్‌కు తెలంగాణ బియ్యం

**- తొలివిడతగా 12,500 మెట్రిక్ టన్నుల బియ్యం ఎగుమతి**

**- జెండా ఊపిన ప్రారంభించిన మంత్రి ఉత్తమ్..**

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) ఏప్రియల్ 1: కాకినాడ పోర్టు నుండి ఫిలిప్పీన్ దేశానికి నౌక ద్వారా బియ్యం రవాణాను తెలంగాణకు చెందిన జల వనరులు, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్ ఉత్తం కుమార్ రెడ్డి సోమవారం జెండా ఊపి ప్రారంభించారు. సోమవారం మంత్రి ఉత్తమ్ హైదరాబాదు నుంచి కాకినాడ పోర్టుకి హెలికాప్టర్ ద్వారా వచ్చారు. కాకినాడ పోర్ట్ నుండి ఫిలిప్పీన్స్ దేశానికి తెలంగాణ బియ్యం రవాణా చేసే ప్రక్రియ ప్రారంభమైంది. తెలంగాణలో పోర్టు లేని నేపథ్యంలో డ్రై పోర్టు నిర్మించాలని అప్పటి తెలంగాణ సీఎం కె చంద్రశేఖరరావు ప్రయత్నించినా కార్యరూపం దాల్చలేదు. ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి చొరవతో ఈ ప్రక్రియ కార్యరూపం దాల్చింది. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం ఫిలిప్పీన్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ కాకినాడ పోర్టు నుంచి షిప్ ద్వారా 8 లక్షల టన్నుల బియ్యం ఇవ్వడానికి ఒప్పందం కుదుర్చుకున్న పరిస్థితిలో తొలి విడతగా 12,500 మెట్రిక్ టన్నుల తెలంగాణ బియ్యం ఎగుమతి కానుంది. ఆదిత్య బిర్లా గ్లోబల్ ట్రేడింగ్(సింగపూర్) పిటిఇలిమిటెడ్ ఫిలిప్పీన్స్ ప్రభుత్వం తరపున ఈ రవాణా చేయనుందివియత్నాంకు చెందిన ఎంవి ట్రోన్గ్ ఎన్ షిప్ ద్వారా ఈ ఎగుమతి జరిగింది. తొలిసారిగా జరగనున్న ఈ అరుదైన కార్యక్రమాన్ని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దగ్గరుండి పర్యవేక్షించారు.





# చలివేంద్రం ప్రారంభించిన ఉమ్మడి జిల్లా డిసిసిబి ఛైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి





మునుగోడు ఏప్రిల్ 01 (నిజం న్యూస్): మండల కేంద్రంలోని అశ్వసేన యూత్, పాల్వాయి గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఉమ్మడి జిల్లా డీసీసీబి ఛైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ఇలాంటి మంచి కార్యక్రమాలు చేపట్టడం అభినందనియం అన్నారు ఇలాంటి మంచి కార్యక్రమాలు చేసి మరెందరికో మార్గదర్శకం కావాలని చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు, మాజీ జడ్పిటిసిలు,మాజీ సర్పంచులు, వివిధ హోదాలో ఉన్న ప్రజా ప్రతినిధులు వివిధ ప్రజా సంఘాల నాయకులు యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉంది

ఆదోని ఏప్రిల్ 01 (నిజం న్యూస్ రిపోర్టర్ శంకర్ )రాష్ట్రవ్యాప్తంగా గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో జరుగుతున్న పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఆదోనిలో సైతం పెన్షన్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధికార ప్రతినిధి ఆదూరి విజయ్ కృష్ణ మాట్లాడుతూ పెన్షన్ పంపిణీ కార్యక్రమం సజావుగా జరిగేందుకు ప్రతి వార్డులో బిజెపి నాయకులు సచివాలయ కార్యాలయ సిబ్బందితో సమన్వయంగా దగ్గరుండి సమీక్షించాలని బిజెపి గౌరవ శాసనసభ్యులు డాక్టర్ పార్థసారథి సూచించారన్నారు. ఈ నేపథ్యంలో 38వ వార్డు మరియు 39వ వార్డులలో బిజెపి నాయకులతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నామని తెలిపారు. పెన్షన్ పంపిణీ కార్యక్రమం ద్వారా ఆర్థికంగా చితికిల పడిన పేద ప్రజల జీవితాల్లో బ్రతుకులపై ఆశలు నింపి తద్వారా ఆర్థికంగా నిలదొక్కుకోగల శక్తి సామర్థ్యాలను ఇస్తుందని తెలిపారు. అవ్వ తాతలు, వితంతువులు, దివ్యాంగులు తదితరుల కుటుంబ పోషణకు ఆసరాగా ఉంటుంది అన్నారు. లబ్ధిదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసేందుకు తగు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి తెలిపారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి రమాకాంత్, బిజెపి నార్త్ మండల కార్యదర్శి చంద్ర, నాయకులు శ్రీకాంత్, తాయన్న, లక్ష్మీనారాయణ, టిడిపి నాయకులు పవన్ కుమార్, స్థానిక కౌన్సిలర్ తదితరులు పాల్గొన్నారు.



# సెంట్రింగ్ యూనియన్ కార్మిక నూతన అధ్యక్షుడిగా ఎన్నుకోబడింది



మునుగోడు మార్చి 24 (నిజం న్యూస్): మునుగోడు మండల కేంద్రంలోని సెంట్రింగ్ కార్మిక సంక్షేమ సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలని సెంట్రింగ్ మేస్త్రి కార్మిక సంఘం ఎన్నుకోబడింది. ఈ సెంట్రింగ్ యూనియన్ కార్మిక సంఘం అధ్యక్షుడిగా తోటకూరి మహేష్ నిర్ణయించడం జరిగింది. ఈ సందర్భంగా ఈ సెంట్రింగ్ యూనియన్ కార్మిక సంఘంలో నన్ను అధ్యక్షుగా నియమించిన ప్రతి ఒక్కరికి నేను మీకు అండగా ఉంటూ నేను సంఘాన్ని ముందుకు తీసుకువెళ్తానని మీ అందరికీ ఎలాంటి సమయ సందర్భంలోనూ నేను మీకు తోడుగా ఉంటానని నన్ను నియమించిన వారందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులుగా ఇరిగి లింగం, కార్యదర్శిగా ఎంపల్ల నరేష్, ప్రధాన కార్యదర్శిగా జిల్లా సాగర్, కోశాధికారిగా అందుగుల లింగస్వామి, సలహాదారునుగా కేశ బోయిన మల్లేశం, సహాయ కార్యదర్శిగా సింగ వెంకన్న, గౌరవ అధ్యక్షులుగా తోటకూర నగేష్, మద్ది అంజయ్య, మెదబోయిన శంకర్, వర్కాల సతీష్, ఖమ్మంపాటి పరమేష్, మేకల స్వామి కార్మికులు తదితరులు పాల్గొన్నారు...

# కళారత్న అవార్డు గ్రహీత గొర్రెల రామును అభినందించిన మోడరన్ అధినేత జి. వి. రావు

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్ జిల్లా బ్యూరో... ఏప్రిల్ 1.నిజం చెపుతాం న్యూస్...రాష్ట్ర ప్రభుత్వం సృజనాత్మకత, సాంస్కృతిక సమితి, భాషా సంస్కృతి శాఖ ఆధ్వర్యంలో ఉగాది సందర్భంగా ప్రధానం చేసిన కళారత్న (హంస) పురస్కారం -2025 ను రామచంద్రపురంకు చెందిన బుర్రకథ కళాకారుడు గొర్రెల రాముకి సీఎం చంద్రబాబు అందజేసారు. ఈ సందర్భంగా రాముని మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి. వి. రావు అభినందించారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ... గతములో మోడరన్ ఫౌండేషన్ ద్వారా జి. వి.రావు తనకు కళా రత్న పురస్కారం అందజేస్తారని గుర్తు చేశారు. ఆ పురస్కారం తనకు ఎంతో స్ఫూర్తిదాయకంగా నిలిచిందని, ఆ పరంపర నేటి రాష్ట్రస్థాయి ప్రతిష్టాత్మక అవార్డు తీసుకోవడానికి ఆలంబనగా నిలిచిందన్నారు. అనంతరం జి.వి.రావు మాట్లాడుతూ..... ప్రముఖ కళాకారులు గొర్రెల రాముకి ప్రతిష్టాత్మక ఉగాది పురస్కారం దక్కడం రామచంద్రపురం పట్టణానికే గర్వకారణమని పేర్కొన్నారు. ఆయన దక్కిన పురస్కారం పట్ల మోడరన్ విద్యాసంస్థలు యావత్తు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నట్లు పేర్కొన్నారు. భవిష్యత్తులో రాము మరిన్ని ఉన్నతమైన పురస్కారాలు పొందాలని అభిలాషించారు.గొర్రెల రాము తన కళా ప్రదర్శన ద్వారా సమాజంలో చైతన్యాన్ని తీసుకు వచ్చారని కొనియాడారు.



# కేంద్ర హెూంమంత్రి అమిత్ షా తో ఎంపీ సానా సతీష్ బాబు కీలక భేటీ...



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) ఏప్రియల్ 1 :-నేడు కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ని కలిసి రాష్ట్ర అభివృద్ధి గురించి ఆయన దృష్టికి తీసుకెళ్లడం జరిగింది అని, పలు అంశాలపై ఆయన సానుకూలంగా స్పందించారని ప్రత్యేకంగా రాజ్యసభలో తెలుగుదేశం పాత్ర గురించి కూలంకషంగా చర్చించారని. రాబోయే రోజుల్లో టీడీపీ రాజ్యసభలో ఎలా వ్యవహరించాలి అనే దానిపై పెద్దలు శ్రీ అమిత్ షా తో విలువైన చర్చ జరిగింది కాకినాడ వాస్తవ్యులు ఎంపీ శ్రీ సానా సతీష్ బాబు ఒక ప్రకటనలో తెలియజేసారు

# జనసేన పార్టీలో చేరిన బండి రామ్మూర్తి



బాపట్ల ( నిజం చెపుతాం) బాపట్ల పట్టణానికి చెందిన ప్రముఖ సామాజిక కార్యకర్త, న్యాయవాది బండి రామ్మూర్తి జనసేన పార్టీలో చేరారు. ఈ కార్యక్రమం ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు సమక్షంలో గుంటూరు జనసేన పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా బండి రామ్మూర్తి మాట్లాడుతూ, "జనసేన పార్టీ ప్రజల సంక్షేమం, సమాజంలో న్యాయం, సామాజిక బాధ్యతలను పెద్దగౌరవంగా తీసుకుంటుంది. నేను ఎంతో కాలంగా ఈ పార్టీని క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ, వారి ఆశయాలు, లక్ష్యాలు తెలుసుకున్నాను. ప్రజల సేవ, సమాజం యొక్క అభివృద్ధి కోసం నేను జనసేన పార్టీలో చేరాను. నా కృషి, సహకారం ఈ పార్టీకి ఉపయోగపడుతుందని నమ్మకం"ఉంది అని చెప్పారు. జనసేన ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, "బండి రామ్మూర్తి గతంలో బాపట్ల పట్టణంలో చాలా సామాజిక కార్యక్రమాలను చేపట్టి ప్రజలకు సేవలు అందించారు. ఆయన యొక్క చేరిక జనసేన పార్టీకి ఒక గొప్ప బలంగా మారుతుంది. ఆయన పార్టీలో చేరడం, జనసేన పార్టీకి మరింత శక్తిని ఇవ్వడం ఖాయం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలోగుంటూరు జిల్లా కార్యదర్శి గుంటుపల్లి తులసి కుమారి, విన్నకోట సురేష్, కర్లపాలెం మండల అధ్యక్షుడు గోట్టిపాటి శ్రీకృష్ణ, బాపట్ల టౌన్ నాయకులు కారుమూరి అంజనేష్, దాసరి వినోద్, తిరుమలశెట్టి సాగర్, పెద్ది నాగు, ఏరు బుల్లియ పాల్గొన్నారు.

# పుణ్యక్షేత్రాలలో తనిఖీలు అంతంత మాత్రమే



**౨ బిజెపి మీడియా కన్వీనర్ ఘంటా**
**మచిలీపట్నం,ఏప్రిల్ 1, నిజం న్యూస్ కృష్ణా జిల్లా బ్యూరో**

రాష్ట్రంలోని పుణ్యక్షేత్రాలలో తనిఖీలు తూతూ మంత్రం గా నిర్వహిస్తున్నారని,భద్రతా విషయంలో డొల్ల తనం కనపడుతొందనీ భారతీయ జనతా పార్టీ కృష్ణా జిల్లా మీడియా కన్వీనర్ ఘంటా సతీష్ కుమార్ నాయుడు ఆరోపించారు. ఇటీవల కాలంలో పుణ్యక్షేత్రాలలో అపచారాలు జరగటం సర్వసామాన్యంగా మారిపోయిందని విమర్శించారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా కొన్ని సంవత్స రాలుగా పుణ్యక్షేత్రాలలో సైతం కనపడనవి కూడా కనపడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సిగరెట్,గుట్కా,మందు వంటివి పుణ్యక్షేత్రాలలో కనపడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేసారు. ఇటువంటి అవాంఛనీయమైన వస్తువులు పుణ్యక్షేత్రాలలో కనపడుతున్నాయని అందుకు కారణం ఎవరని ప్రశ్నించారు. తనిఖీలు లో కనపడుతున్న లోపాలే కారణమని స్పష్టం చేశారు. భద్రతా వైఫల్యం కనపడుతోందనీ,అందుకు అధికారులే పూర్తి బాధ్యత వహించాలని అన్నారు. వీటితోపాటు ఇటీవలకాలంలో చూడకూడని మాంసాహారం కూడా బయట పడుతుండటం దిగ్భ్రాంతి కలిగిస్తోందని అన్నారు. కొందరు భక్తులు వీటిని తీసుకురావటం సిగ్గుచేటని విమర్శించారు. తనిఖీలు చేస్తున్నా ఇటువంటివి పుణ్యక్షేత్రాలలో కనపడటం ఆశ్చర్యం కల్గిస్తున్నాయని తెలిపారు. పుణ్యక్షేత్రాలలో సిగరెట్, గుట్కామందు వంటివి కనిపించకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా దొడ్డి దోవన తీసుకొచ్చే వారిని గుర్తించి అటువంటి వారిని చట్టప్రకారం శిక్షించాలని కోరారు.

# జిల్లాస్థాయిలోఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ





కాకినాడ, ఏప్రిల్ 1 (నిజం ప్రతినిధి):ఏప్రిల్ నెల మొదటి రోజు రాష్ట్ర ప్రభుత్వం సామాజిక భద్రత కింద వృద్ధాప్య, ఒంటరి మహిళల, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, మానసిక దివ్యాంగుల తదితరులకు పంపిణీ చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ జిల్లాస్థాయి కార్యక్రమం మంగళవారం సామర్లకోట మండలం, మాధవపట్నం వద్దనున్న జమునకాలనీలో పింఛన్ల పంపిణీలో జిల్లా ఇన్చార్జి అధికారి జీ. వీరపాండ్యన్, జిల్లా కలెక్టర్ షణ్మోహన్, పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చిన్నరాజప్ప, కుడా చైర్మన్ తుమ్మల రామస్వామి ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. జమున కాలనీలో వృద్ధాప్య పింఛను దారు షేక్ హాసిని మున్నిషా, వితంతు పింఛన్దారు మోటూరి కాటమ్మ, వృద్ధాప్య పింఛను దారు చప్పిడి రాఘవ గృహాల వద్దకు వెళ్లి నేరుగా పింఛన్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి అధికారి, జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే పింఛన్ల లబ్ధిదారులతో మాట్లాడి పింఛన్ల సొమ్ము సక్రమంగా అందుతుందా.., ఏ సమయానికి పింఛన్లు ఇస్తున్నారు, పింఛన్లు మీ గృహం వద్దనే ఇస్తున్నారా, పింఛన్ల పంపిణీ చేసే సిబ్బంది డబ్బులు వసూలు చేస్తున్నారా..? అంటూ లబ్ధిదారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జమునా నగర్లోని తోలుబొమ్మ కళాకారులతో మాట్లాడారు. అనంతరం జమునా నగర్ లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రూ.70 లక్షలతో నిర్మించనున్న బ్రిడ్జ్ కు జిల్లా ఇన్చార్జి అధికారి, జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, కుడా చైర్మన్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి అధికారి జీ వీరపాండ్యన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసే క్రమంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా..ఈ సమస్యలను సరి చేసేందుకు జిల్లాలకు ప్రత్యేక ఇన్చార్జ్ అధికారులను నియమించడం జరిగిందన్నారు. సామాజిక భద్రత కింద రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ జిల్లాలో సక్రమంగా చేపట్టాలన్నారు. పింఛన్ల పంపిణీ తీరుపై లబ్ధిదారులకు ఈ నెల నుంచి ఐవీఆర్ఎస్ కాల్స్ పంపించడం జరుగుతుందన్నారు. ఈ ఐవీఆర్ఎస్ కాల్స్ ద్వారా పింఛను తీసుకోవడంలో ఎదురైన సమస్యలను నేరుగా తెలపవచ్చున్నారు. జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ వేసవి దృష్ట్యా పశువులకు అవసరమైన తాగునీరు అందుబాటులో ఉంచే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు 350 నీటి తొట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా సుమారుగా 2వేల పశువుల షెడ్లు ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మించినట్లు ఆయన తెలిపారు. గత నెలలో పల్లె పండుగ కార్యక్రమంలో సీసీ రోడ్లు నిర్మించడం జరిగిందిన్నారు. రానున్న రోజుల్లో సీసీ డ్రైన్లు ఇతర అభివృద్ధి కార్యక్రమాలు కూడాలు పెద్ద ఎత్తున చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. పింఛన్ల పంపిణీలో సచివాలయం సిబ్బంది ఎటువంటి నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఉద్యోగరీత్యా ఇబ్బందులు పడడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సందర్భంగా హెచ్చరించారు. పెద్దాపురం శాసనస భ్యులు నిమ్మకాయల చిన్నరాజప్ప మాట్లాడుతూ జమున నగర్ కాలనీ కాకినాడ పట్టణానికి దగ్గరగా ఉన్న అభివృద్ధికి చాలా దూరంలో ఉందన్నారు. కాలుని వాసులు ఎన్నో సంవత్సరాలగా ఎదురుచూస్తున్న బ్రిడ్జి నిర్మాణ పనులకు రూ.70 లక్షలతో నేడు శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పింఛన్ పంపిణీ కార్యక్రమం సక్రమంగా అమలవుతుందా లేదా అనేదానిపై క్షేత్రస్థాయిలో పర్యవేక్షించేందుకు జిల్లాలకు ప్రత్యేక ఇన్చార్జ్ అధికారులను నియమించారన్నారు. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా పదవి చేపట్టిన పది నెలల్లోనే పెద్దాపురం నియోజకవర్గంలో సంబంధించి గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం నిధులు రూ.50 కోట్లతో వివిధ రకాల పనులు చేపట్టడం జరిగిందిన్నారు. కాండ్రకోట లోని బ్రిడ్జి నిర్మాణం మొత్తం కోటి రూపాయలు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీవో ఎస్.మల్లి బాబు, డ్వామా పీడీ ఎ.వెంకటలక్ష్మి, డీఎం అండ్ హెచ్ఓ డా.జె. నరసింహ నాయక్, ఏపీడి వసంత మాధవి ఇతర ప్రజాప్రతినిధులు అధికారులు, సామర్లకోట మండలం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంజనీరింగ్ పనులను మమురంగా నిర్వహించాలని సూచనలు ఇచ్చిన -వీర పాండ్యన్



కాకినాడ, ఏప్రిల్ 1 (నిజం ప్రతినిధి): వర్షాలు ప్రారంభమైయ్యేలోపు రానున్న మూడు నెలల్లో జిల్లాలో చేపట్టిన ఇంజనీరింగ్ పనులను ముమ్మరంగా నిర్వహించాలని, పటిష్టమైన వేసవి కార్యచరణ అమలు చేయాలని జిల్లా ప్రత్యేక అధికారి, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ కమీషర్ జి.వీరపాండ్యన్ అధికారులను కోరారు. మంగళవారం మధ్యాహ్నం కలెక్టరేట్ కోర్టు హాలులో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి, వివిధ శాఖల జిల్లా అధికారులుతో జిల్లా ప్రత్యేకాధికారి జి.వీరపాండ్యన్ సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఇటీవల రాష్ట్రముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన సమావేశంలో జిల్లా అభివృద్ధికి సంబంధించి తాను ప్రెజెంటేషన్ ద్వారా శాఖల సమర్పించిన అంశాలను జిల్లాకలెక్టర్ షణ్మోహన్ సగిలి ఆయనకు వివరించారు. అనంతరం జిల్లా ప్రత్యేకాధికారి వీరపాండ్యన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సమీక్షా నివేదికలో పొందుపరచిన లక్ష్యాల సాధనకు ఆయా శాఖల అధికారులు అంకితభావంతో కృషిచేసి జిల్లాలను అన్నిటా ముందు నిలపాలని కోరారు. ప్రతీ మూడు నెలలకొకసారి జిల్లా ప్రగతిని ముఖ్యమంత్రి సమీక్షించ నున్నందున, వార్షిక లక్ష్యాన్ని త్రైమాసాల వారిగా లక్ష్యాలుగా విభజించుకుని ప్రణాళికా బద్దంగా వాటిని పూర్తి చేయాలని ఆయన సూచించారు. ముఖ్యంగా వివిధ ఇంజనీరింగ్ శాఖలు చేపట్టిన నిర్మాణ, నిర్వహణ పనులను వానాకాలం మొదలైయ్యే లోపు సాధ్యమైనంత ఏక్కవగా చేపట్టాలన్నారు. అలాగే రానున్న 3 నెలల్లో పెద్ద సంఖ్యలో ఉపాధి హామీ పనులు చేపట్టి, కూలీలకు పనులు, వేతనాలు కల్పించాలని కోరారు. అయితే వేసవి ఎండలను దృష్టిలో ఉంచుకుని పనులను ఉదయం 11 గంటలలోపు, మధ్యాహ్నం 4 గంటల తరవాత మాత్రమే చేయించాలని సూచించారు. రానున్న వేసవి మాసాల్లో ప్రజలకు త్రాగునీటి సరఫరా అత్యంత ప్రాధాన్యతాంశంగా మున్సిపల్ కమీషన్లు, పంచాయితీ, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు చేపట్టాలని, నీటివనరులన్నిటినీ క్లీనింగ్, ఫ్లష్టింగ్ చేయించాలని, నీటి ఎద్దడి ఎదురైయ్యే ఆవాసాల పై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అలాగే వేసవి వడగాడ్పుల వల్ల ఎదురైయ్యే సమస్యలను సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు వైద్య ఆరోగ్య శాఖ సమాయత్తం కావాలని, వడదెబ్బ బాధితుల వైద్యం కోసం పిహెచ్సిలు, సిహెచ్సిలు, ఏరియా, జిల్లా ఆసుపత్రులలో 4 నుండి 6 పడకలతో ప్రత్యేక వార్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రతి ఎఎన్ఎం వద్ద 500, పిహెచ్సిలలో వెయ్యి, సిహెచ్సిలలో 5 వేలు, జిల్లా ఆసుపత్రిలో 10వేలు ఓఆర్ఎస్ పాకెట్లు సదా అందుబాటులో ఉంచాలని, అన్ని ఆంబులెన్సులో ఎమర్జెన్సీ రెస్క్యూ మెకానిజం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా వృద్దులు, పిల్లలు వడదెబ్బకు గురికుండా జాగ్రత్తలు పాటించేలా సూచించాలని, వడగాడ్పుల వల్ల ఎక్కడా మరణాలు జరుగకుండా చూడాలని కోరారు. దాతల సహకారంతో జిల్లా వ్యాప్తంగా చలివేంద్రాలు ఏర్పాటు చేసి చల్లని నీరు, మజ్జిగ పంపిణీ చేయాలన్నారు. వేసవి శెలవులలో పిల్లలు కాలువలు, చెరువులు, కుంటలలో ఈతకు వెళ్లి ప్రమాదాలకు లోనుకాకుండా చూడాలని, ఈమేరకు తల్లిదండ్రులను అప్రమత్తం చేయాలని ఆదేశించారు. పశువులకు త్రాగునీటి కొరత లేకుండా ఉపాధి హామీ పథకం ద్వారా ఏర్పాటు చేసిన తొట్టెలలో నీటిని నింపాలన్నారు. పశువులతో పాటు వీధి కుక్కలు, పక్షులకు, వనజీవులకు త్రాగునీరు అందించే ఏర్పాట్లు చేయాన్నారు. జిల్లాలో మొదలైన రబీ పంటల కోతలను త్వరితగతిన పూర్తి చేసి, వేసవి అపరాల పంటలు, తదుపరి ఖరీఫ్ పంటల సాగు సకాలంలో చేపట్టాలా రైతులకు సూచనలు జారీ చేయాలని వ్యవసాయ శాఖ అధికారులను కోరారు. స్కిల్ డవలెప్మెంట్, జాబ్ మేళా కార్యక్రమాల ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. జిల్లాకు నిర్ధేశించుకున్న లక్ష్యాల సాధన ప్రగతిని ప్రతి పక్షం రోజులకొకసారి సమీక్షిస్తామని, ఆయా శాఖలు ప్రణాళికాబద్ధమైన కార్యాచరణలతో లక్ష్యాలను పూర్తి చేసి అన్నిటా జిల్లాను ముందువరసలో నిలపాలని ప్రత్యేక అదికారి వీరపాంధ్యన్ అధికారులను కోరారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, కాకినాడ మున్సిపల్ కమీషనర్ భావన, డిఆర్ఓ జె.వెంకట్రావు, జడ్పి సిఈఓ వివివిఎస్ లక్ష్మణరావు, డ్వామాపిటీ పి.వెంకటలక్ష్మి, డిఈఓ పి.రమేష్, డిఎంహెచ్ఓ జె.నరశింహనాయక్, వివిధ శాఖల జిల్లా అదికారులు పాల్గొన్నారు.

# వైసీపీలో తమకు విలువ ఇవ్వకపోవడంతోనే తమ ఇష్ట పూర్వకంగా బిజెపిలో చేరమన్న బిక్కవోలు ఎంపీపీ తేతలి సుమ..

నిజం చెపుతాం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి ఏప్రిల్ 01తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం బిక్కవోలు ఎంపీపీ కార్యాలయంలో ఎంపీటీసీలు కొర్ల చక్కెర రావు, జంపా వెంకటలక్ష్మి, గొర్రెల భాగ్యలక్ష్మి, తొండపు శాంతి శ్రీలక్ష్మి, సువర్ణ లత, చిన్నం వీర రాఘవరెడ్డితో కలిసి బిక్కవోలు ఎంపీపీ తేతలి సుమ మీడియాతో మాట్లాడుతూ తామేదో డబ్బుకి అమ్ముడు పోయినట్లు,బెదిరించి బిజెపిలో చేర్చుకున్నట్లు వస్తున్న వార్తలు అవాస్తవమని తామే ఇష్టపూర్వకంగా బిజెపిలో చేరినట్లు తెలిపారు. వైసీపీ పార్టీ తరపున గత మూడున్నర సంవత్సరాలుగా ఎంపీటీసీగా కొనసాగుతున్న కనీస గౌరవం దక్కలేదని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి నాయకత్వంలో తమకు తగిన ప్రాధాన్యతిస్తూ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములు చేస్తూ ప్రోటోకాల్ ప్రకారం తమకు దక్కవలసిన గౌరవం ఇస్తున్నారని తెలియజేశారు. ఎంపీటీసీ చిన్నం వీరరాఘవరెడ్డి మాట్లాడుతూ ఎంపీటీసీగా ఎన్నికై మూడున్నర సంవత్సరాలు అయిందని, కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాతే ఎంపీటీసీగా తనకు ఓ గుర్తింపు లభించిందన్నారు.వైసిపి పాలనలో తనకు ఎలాంటి గుర్తింపు ఉండేది కాదన్నారు.గత ప్రభుత్వ కాలంలో కనీసం ఎమ్మెల్యే ని కలిసేందుకు కూడా వీలు అయ్యేది కాదన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించేందుకే ఎంపీటీసీగా ఎన్నికైతే తమ సమస్యలను కూడా పరిష్కరించలేక పోయే వాళ్ళమని వాపోయారు. తామె ఎవరు ఎటువంటి ప్రలోభాలకు లొంగలేదని ఇష్టపూర్వకంగానే బిజెపిలో చేరామని తెలిపారు.ఎంపీటీసీ తొండపు శాంతి శ్రీలక్ష్మి మాట్లాడుతూ.తమనెవరు ఇబ్బంది పెట్టడం కానీ డబ్బులు ఇచ్చి పార్టీలో చేర్చుకోవడం కానీ చేయలేదని తమ ఇష్టపూర్వకంగానే బిజెపిలో చేరినట్లు చెప్పారు.ఎంపీటీసీగా గెలిచిన తర్వాత ఇప్పటివరకు తమ పదవికి న్యాయం చేయలేదని, పార్టీ మారితే తమకు తగిన గుర్తింపు వస్తుందని, ప్రజా సమస్యలను పరిష్కరించవచ్చు అనే ఆలోచనతోనే పార్టీ మారినట్లు ఆమె చెప్పారు.ఎంపీటీసీ గొర్రెల భాగ్యలక్ష్మి మాట్లాడుతూ తను ఇష్ట ప్రకారమే బిజెపిలో చేరానన్నారు.మరో ఎంపీటీసీ జంపా వెంకటలక్ష్మి మాట్లాడుతూ.. వైసిపి నుంచి బిజెపిలోకి ఇష్టపరకారం వచ్చామన్నారు. గత ప్రభుత్వం ఎంపిటిసి లందరూ ఏమయ్యారని ఆలోచన కూడా చేయలేదని దీంతోనే తాను పార్టీ మారినట్లు తెలిపారు.ఎవరు ప్రలోభ పెట్టలేదని ఆమె చెప్పారు.ఎంపీటీసీ కొర్ల చక్ర రావు మాట్లాడుతూ.తనని ఎవరూ భయపెట్టలేదని ఎవరు డబ్బు ఇవ్వలేదని తాను బిజెపిలో చేరాలనే ఉద్దేశంతోనే పార్టీ మారినట్లు చెప్పారు.గతంలో తెలుగుదేశం పార్టీలోనే ఉండేవాడిని అనంతరం వైసీపీలో చేరి ఎంపీటీసీగా గెలుపొందనన్నారు.





అయితే తనకు ఎంపీటీసీగా వైసీపీలో విలువ లేకపోవడంతోనే పార్టీ మారినట్లు తెలియజేశారు

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# హెచ్ సి యు భూముల వేలం నువెంటన్నేఉపసంహారించాలి...

– సిపిఎం డిమాండ్. మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 01, (నిజం న్యూస్).హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ హెచ్ సి యు స్థలాన్ని అక్రమంగా ఆక్రమించుకొని అమ్మడానికి నిరసిస్తూ మంగళవారం యూనివర్సిటీ గేటు ముందు జరిగే నిరసన ధర్నా కు సిపిఎం ఇచ్చిన పిలుపులో భాగంగా మహబూబాబాద్ పోలీస్ స్టేషన్ లో సిపిఎం నాయకుల ముందస్తు అరెస్టులు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆకుల రాజుమాట్లాడుతూ,హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ హెచ్ సి యు లోని సర్వే నెంబర్ 25లోని సుమారు 400ఎకరాల భూములను రాష్ట్ర ప్రభుత్వం వేలం వేయాలని నిర్వహించడం దారుణమని దీన్ని తీవ్రంగా ఖండించారు. ఒక వైపు వందలది బుల్డోజర్లు భూమిని చదను చేస్తున్నాయి మరో వైపు అ భూమీ తమాదేనంటు అక్రమ కూల్చివేతకు నిరసనగా విద్యార్థులు ఆందోళన ర్యాలీలు ధర్నాలు విద్యార్థుల ఉద్యమంతో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ అట్టుడుకుతుంది భారీగా పోలీసు భాలగలను యూనివర్సిటీ లో మొహరించగా దాన్ని యూనివర్సిటీ విద్యార్థులు తీవ్రంగా ఖండించిన విద్యార్థుల నిరసన కార్యక్రమన్ని చేపట్టారు. దాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఉక్కుపాదంతో అణిచివేయాలని చూస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వన్ని ప్రజలు ప్రజాస్వామ్య వదులు ఖండించాలని అన్నారు. టీచింగ్ నాన్ టీచింగ్ ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళనలను అక్రమ వేలానికి వ్యతిరేకంగా చేస్తున్న నిరసన ను పోలీసులు అడ్డుకొని లాటిచార్జీలు చేసారు .దాన్ని విద్యార్థులు తీవ్రంగా ప్రతిఘటించారాని అన్నారు నిరసనలో పాల్గున్న పీహెచ్డీ విద్యార్థుల పై విద్యార్థి సంఘం నాయకులలైన భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ ఎఫ్ ఐ మరో విద్యార్థి సంఘం నాయకులపై 329(3)118(1)132.191(3)351(3)ఆర్ డబ్ల్యూ 3((5)పోలీసులు అక్రమ కేసులు పెట్టడం దారుణమైన చర్య అని అన్నారు .విద్యార్థులు




చేస్తున్న పోరాటం వాళ్ళకోసమే కాదని భవిష్యత్ తరాలవరి కోసమేనాని అన్నారు. విద్యార్థులు భూమి వేలంపాటకు నిరసన కార్యక్రమన్ని సిపిఎం పార్టీ సిపిఎం అనుబంధ విద్యార్థి సంఘాలు అండగా ఉంటాయని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేపట్టిన హెచ్ సి యు భూమి వేలం పాటను వెంటనే ఆపకపోతే ప్రజా అగ్రహానికి గురికాక తప్పదాని భవిష్యత్ లో జరగబోయే పరిణామాలకు భాధ్యత వహించాల్సి ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమం లో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి, సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి బానోతు సీతారాం నాయక్, పట్టణ కమిటీ సభ్యులు టూ టౌన్ ఏరియా కార్యదర్శి రావుల రాజు, పట్టణ కమిటీ సభ్యులు చిపిరి యాకయ్య, హేమ నాయక్, విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ, జిల్లా నాయకులు బానోతు సింహాద్రి నాయక్, లను మహబూబాబాద్ టౌన్ పోలీసులు అరెస్ట్ చేసారు.

# నూతనంగా మంజూరైన 40 మంది వితంతువులకు పెన్షన్లు అందచేసిన ఎమ్మెల్యే నల్లమిల్లి

నిజం చెపుతాం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి ఏప్రిల్ 01తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం బిక్కవోలు ఎంపీడీఓ కార్యాలయంలో "ఎన్టీఆర్ భరోసా" సామాజిక పెన్షన్లు బిక్కవోలు మండలానికి సంబంధించి నూతనంగా మంజూరైన 40 మంది వితంతువులకు పెన్షన్లు అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి చేతుల మీదగా అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,అన్న నందమూరి తారకరామారావు మొట్టమొదటి సారిగా వృద్ధాప్య పింఛన్లను ఇవ్వడం మొదలు పెడితే దేశం మొత్తం ఆశ్చర్యపోయిందని.మొన్నటి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం వృద్ధాప్య ఫింఛన్లను రూ 4000 వికలాంగ ఫింఛన్లను రూ 6000 కి పెంచడం జరిగిందని,బిక్కవోలు మండలానికి నేడు నూతనంగా 40 వితంతు ఫింఛన్లు మంజూరు అయ్యాయని,అనపర్తి నియోజకవర్గలో 39,699 ఫింఛన్లకు రూ 16.94 కోట్లు నియోజకవర్గం మొత్తానికి పంపిణీ చేయడం జరుగుతుందని




తెలియజేశారు.ఈ కార్యక్రమ%శీ%లోబిక్కవోలు ఎంపీపీ తేతలి సుమ,బిక్కవోలు మండల ఎంపీటీసీలు చిన్నం వీర రాఘవరెడ్డి,కొర్ల చక్రరావు,జంపా వెంకటలక్ష్మి, గొర్రెల భాగ్యలక్ష్మి,తొండాపు శాంతి శ్రీలక్ష్మి, ఎన్.సువర్ణలత బిక్కవోలు మండల ఎన్డీఏ నాయకులు,బిక్కవోలు గ్రామ ఎన్డీఏ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమాజ జాగృతంలో జర్నలిస్టులు కీలకం

**- సమస్యలు ఎత్తి చూపడమే కాదు..**
**-సమాజిక సేవలో ముందుడటం ఆదర్శనీయం**
**- జనసేన పార్టీ నాయకులు మండలనేని చరణ్‌తేజ**
**- అడపా అశోక్‌కుమార్ మిత్రులు పలు సేవా కార్యక్రమాలుగాను ఉత్తమసేవా పురస్కారం అందుకున్న ప్రెస్‌క్లబ్ నాయకులకు సత్కారం..**





చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) ఏప్రియల్:01చిలకలూరిపేట:సమాజ నిర్మాణంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని, సమాజంలో మార్పు కోసం ప్రయత్నిస్తునే, సమాజ సమాజిక సేవలో కూడా జర్నలిస్టులు భాగస్వాములు కావడం అభినందనీయమని జనసేన పార్టీ నాయకులు మండలనేనిచరణ్‌తేజ అన్నారు.పలు సేవా కార్యక్రమాలు చేపట్టిన ఏపీయూడబ్ల్యూజే ఎగ్జిక్యూటివ్ మెంబర్ ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట అధ్యక్షులు అడపా అశోక్‌కుమార్, కార్యదర్శి షేక్ దరియావలి ఉగాది సందర్భంగా ఉత్తమ సేవా పురస్కారాన్ని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు, జిల్లా ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, నరసరావుపేట శాసనసభ్యులు చదలవాడ అరవింద్ బాబు చేతులుగా అందుకున్నారు.ఈ సందర్భంగా మంగళవారం మండలనేని చరణ్‌తేజ కార్యాలయంలో వీరిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో కోట్ల మందిని కదిలించి చైతన్యం చేసే సాధనం జర్నలిజమని, పత్రిక విలేకరులు తమ వృత్తి పట్ల వన్నె తెచ్చే విధంగా పనిచేయాలని సూచించారు. సమాజ అభివృద్ధికి జర్నలిస్టులు పాత్ర కీలకం..ఎన్నో ఆటంకాలు ఎదురైనప్పటికిను కష్టాలు కూడా లెక్కచేయకుండా పత్రికా ప్రతినిధులు పనిచేయటం స్ఫూర్తిదాయకమని మండలనేని చరణ్‌తేజ అన్నారు.సమాజ అభివృద్ధికి జర్నలిస్టులు పాత్ర కీలకంగా ఉంటుందని, సమాజంలో ఉన్న సమస్యలను గుర్తించి వాటిని పరిష్కార మార్గాలు చూపడంతోపాటు,సేవా కార్యక్రమాల్లోనూ తాము సైతం ప్రెస్ క్లబ్ పనిచేయడం ఆదర్శనీయని కొనియాడారు. సమస్యలను వార్తలుగా మలచటమే కాకుండా, సమాజానికి సేవా చేయాలన్న సంకల్పంతో కరోనా విపత్కర పరిస్థితుల్లోనూ విజయవాడ వరదబాధితులకు సహాయం వరకు అడపా అశోక్‌కుమార్ మిత్రులు పలు సేవా కార్యక్రమాలు చేపట్టారని వివరించారు. ప్రతి జర్నలిస్టు సామాజిక స్పృహ, సామాజిక బాధ్యత, సామాజిక భద్రత కలిగి ఉండాలన్నారు. జర్నలిస్టులు వారికున్న సమాచారంతో వాస్తవ కథనాలు ఇస్తుంటారని, అధికారులు, ప్రజాప్రతినిధులు పాజిటివ్‌గా తీసుకోవాలన్నారు. వ్యక్తిగత రాగధ్వేషాలు పెంచుకోరాదని సూచించారు.ఈ కార్యక్రమంలో సాక్షిత ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో తోట మల్లికార్జునరావు, శివనారాయణ, జన సైనికులు జాగ్రోద్ స్వామి, గుంజి,దాసరి కొండలరావు,తదితరులు ఉన్నారు.

# క్యాంపస్ భూములను లాక్కోవడాన్ని ఖండిస్తున్నాం...

**- విద్యార్థులకు మద్దతు ప్రకటించిన పిడిఎస్యు నాయకుల అక్రమ అరెస్టులను ఖండించండి.**
**- బానోతు దేవేందర్, పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి,**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్01, (నిజం న్యూస్).రేవంత్ రెడ్డి విద్యార్థులను మోసం చేస్తున్నాడు. హామీలు తుంగలో తొక్కి భూములు హరిస్తున్న అరాచక పాలన.రేవంత్ రెడ్డి పాలన అనిచివేత అక్రమ అరెస్టులు విద్యార్థులపై దాడులు.ఎన్నికల హామీలను మరిచిపోయిన రేవంత్ రెడ్డిఇప్పుడు విద్యార్థుల భూముల మీద దండయాత్ర చేస్తున్న రేవంత్ రెడ్డి.హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులపై లాఠీచార్జిని, క్యాంపస్ భూములను లాక్కోవడాన్ని ఖండిస్తూ, విద్యార్థులకు మద్దతుగా నిలిచిన పిడిఎఫ్ రాష్ట్ర కార్యవర్గమును అదేవిధంగా, పిడిఎస్యు రాష్ట్ర కార్యదర్శి సాంబ అన్న ను ఇల్లందులో రాత్రిపూట తెల్లవారుజామున అరెస్టు చేశారు. ఇదెక్కడి ప్రజాస్వామ్యమని పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ప్రశ్నించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజా పాలన పేరుతో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని వాగ్దానం చేసి ఏడో గ్యారెంటీగా తెలంగాణలో ప్రజాస్వామ్యాన్ని నిలబెడతామని ఎన్నికల ముందు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నది. దీనిలో భాగంగానే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విలువైన భూములను రేవంత్ ప్రభుత్వం బలవంతంగా తీసుకుంటుంది. ఇది ముమ్మాటికి అప్రజాస్వామ్యమైన చర్య. విశ్వవిద్యాలయాల అభివృద్ధి కోసం విద్యార్థులకు సరైన వసతులు, పరిశోధన కేంద్రాల కోసం వినియోగించుకోవాల్సిన 400 ఎకరాల సెంట్రల్ యూనివర్సిటీ భూములను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమల పేరుతో, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెబుతూ యూనివర్సిటీ భూములను బడా కార్పొరేట్ శక్తులకు దారాదత్తం చేయడం కోసం పూనుకుంది. దీని మూలం గా భవిష్యత్ లో క్యాంపస్ లో చదివే విద్యార్థులకు తీరని అన్యాయం జరుగుతుందనీ గత కొంతకాలంగా విద్యార్థులు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అయినప్పటికీని




ప్రభుత్వం నియంత్రత్వ ధోరణితో పోలీసుల సహకారంతో యూనివర్సిటీలోకి అక్రమంగా చొరబడి జెసిబి లను తీసుకొచ్చి క్యాంపస్ కి సంబంధం లేని పనులు ప్రారంభిస్తున్న సందర్భంగా యూనివర్సిటీ భూముల వేలంకు వ్యతిరేకంగా ఆదివారం విద్యార్థులు,విద్యార్థి సంఘాల నాయకుల ఆధ్వర్యంలో వారి క్యాంపస్ భూముల సంరక్షణకై శాంతియుతంగా జెసిబి లను అడ్డుకుంటూ ఆందోళన నిర్వహించారు. పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించి విద్యార్థులపై లాఠీచార్జిని ప్రయోగించారు ,హాస్టల్ గదిల్లోకి అక్రమంగా ప్రవేశించి విద్యార్థినీ,విద్యార్థులతో దుర్భాషలాడుతూ అత్యంత పాషవికంగా నెట్టుకుంటూ భయానక వాతావరణన్ని సృష్టించి అరెస్టు చేశారు. అరెస్టు చేసిన విద్యార్థులందరినీ తక్షణమే విడుదల చేయాలని,తక్షణమే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ప్రజాస్వామిక వాతావరణాన్ని నెలకొల్పేలా యూనివర్సిటీలో మొహరించిన పోలీసు బలగాలను వెనక్కి పంపాలని,రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న భూములను వెంటనే హైదరాబాద్ సెంటర్ యూనివర్సిటీ పేరుతో రిజిస్ట్రేషన్ చేసి విద్యార్థులకు ఇవ్వాలని, లాఠీచార్జ్ చేసిన పోలీసులపై కేసు నమోదు చేస్తూ చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది. లేని పక్షాన భవిష్యత్తులో పెద్ద ఎత్తున విద్యార్థి ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమంలో నవీన్, వినేష్, ప్రకాష్, భాస్కర్, మహేందర్, సిద్దు, హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

# టీ.ఎస్.జె.యు జిల్లా జర్నలిస్ట్ నాయకులను ఘనంగా సన్మానించిన సేవాలాల్ సేన జిల్లా కమిటీ



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) ఏప్రిల్ 1: జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాకతీయ ప్రెస్ క్లబ్ లో తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ నూతన జిల్లా కమిటీ జిల్లా అధ్యక్షుడిగా ఎడ్ల సంతోష్, ప్రధాన కార్యదర్శి దొమ్మటి రవీందర్ లు ఇటీవల ఎన్నిక కావడం జరిగింది. ఈ సందర్భంగా బంజారా సేవాలాల్ సేన జిల్లా కమిటీ నాయకులు కాకతీయ ప్రెస్ క్లబ్ లో టీ.ఎస్.జె.యు జిల్లా కమిటీ నాయకులను శాలువాతో ఘనంగా సన్మానించుకోవడం జరిగిందని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన టీ.ఎస్.జె.యు జిల్లా కమిటీ ఎన్నిక కావడం వారిని ఘనంగా సన్మానం చేయడం జరిగింది. మరెన్నో ఉన్నంతమైన పదవులు చేపట్టాలని మేము మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం అని అన్నారు. బంజారా సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు భూక్య రాజు నాయక్ ముఖ్య రూప్ సింగ్ సేవాలాల్ సేన జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ రాజు నాయక్, సేవాలాల్ సేన జిల్లా ఉపాధ్యక్షులు నగవత్ రాజేందర్ నాయక్, సేవాలాల్ సేన జిల్లా నాయకులు, ఈ కార్యక్రమంలో జర్నలిస్టు నాయకులు జిల్లా ఉపాధ్యక్షుడు బండారి రాజు, సంయుక్త కార్యదర్శి కడపక రవి, ఆర్గనైజ్ సెక్రెటరీ చంద్రమౌళి, జిల్లా నాయకులు బొల్లేపల్లి జగన్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రంపై పోరుకు ఢిల్లీ బయలుదేరిన నర్సంపేట నియోజకవర్గ బీసీ సంఘం శ్రేణులు

**- నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్**

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఏప్రిల్ 1(నిజం చెపుతాం న్యూస్)బీసీలకు 42% పార్లమెంటులో బిల్లు పెట్టి చట్టాన్ని చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపు మేరకు ఈ నెల 2వ తేదీన హలో బీసీ చలో ఢిల్లీ ధర్నా కార్యక్రమం ఢిల్లీ కేంద్రంగా జంతర్ మంతర్ వద్ద బిసి పోరుగర్జన తో కేంద్రంపై ఒత్తిడి తేవడానికి నర్సంపేట నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున బిసి సంక్షేమ సంఘం నాయకులతో పాటు బీసీ శ్రేణులు మంగళవారం కాజీపేట రైల్వే స్టేషన్ నుండి పెద్ద ఎత్తున తరలి వెళ్లడం జరిగిందని నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట మండల నాయకులు చెన్నూరి రవి ముదిరాజ్, చెన్నారావుపేట మండల నాయకులు మహిళా అధ్యక్షురాలు బండి విజయ, నర్సంపేట మండల నాయకులు నూనె రంజిత్, మారపాక రమేష్, మహిళా ప్రధాన కార్యదర్శి కారుపోతుల శ్రీదేవి, కోడూరి శ్రీదేవి, దుగ్గొండి మండల నాయకులు కడారి సురేష్, బీసీ



సంఘం నాయకులు, కారుపోతుల వీర భద్రయ్య, బండి వెంకటేశ్వర్లు, చాగంటి రమేష్, అమ్మ రమేష్, బర్ల యాకయ్య లతోపాటు బీసీ లు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ గౌస్ పాషా కు తన ప్రగాఢ సానుభూతిని తెలిపిన చిత్తనూరి శ్రీనివాస్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 01, (నిజం న్యూస్).మహబూబాబాద్ పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్టు మహమ్మద్ గౌస్ పాషా సతీమణి గత శనివారం గుండెపోటుతో హఠాత్ మరణం చెందింది. ఈ సందర్భంగా టి యు డబ్ల్యూ జె మానుకోట జిల్లా అధ్యక్షుడు చిత్తనూరు శ్రీనివాస్, పెనుగొండ రామారావు, గాడి పెల్లి శ్రీహరిలు,గౌస్ పాషాను కలిసి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



# సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలాన్ని వెంటనే ఆపాలి...

**- యూనివర్సిటీ విద్యార్థులు, నాయకుల పై పెట్టిన కేసులను వెంటనే కొట్టివేయాలి.**
**- తొర్రూర్ లో సిపిఎం నాయకుల అక్రమ అరెస్టు**

తొర్రూరు, ఏప్రిల్ 01(నిజం చెప్పుతాం)హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలం పాటను వెంటనే నిలిపివేసి సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం రోజు తొర్రూర్ మండల కేంద్రంలో సిపిఎం పార్టీ నాయకులను మరియు ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం జరిగింది.ఈ అక్రమ అరెస్టులను ఖండించాలని వారు అన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను ప్రభుత్వం అమ్మకానికి పెట్టే ప్రయత్నాలను విరమించాలని, సోమవారం జరిగినటువంటి యూనివర్సిటీ విద్యార్థుల పోరాటంపై పోలీసుల పైశాచికత్వాన్ని వారు తీవ్రంగా ఖండించారు. ప్రజా పాలనలో కూడా యూనివర్సిటీ భూములు అమ్ముకునే పరిస్థితి తప్పడం లేదని వారు ప్రభుత్వాన్ని ఎద్దేవా చేశారు. హెచ్ యుసి యూనివర్సిటీ భూమిని వేలం పాట ద్వారా అమ్మకానికి పెట్టడం చాలా దురదృష్టకరమని, సోమవారం విద్యార్థులను విద్యార్థి సంఘ నాయకులను అరెస్టు చేయడం, మంగళవారం రోజు అర్ధరాత్రి నుంచి సిపిఎం పార్టీ నాయకులు ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నాయకులను ముందస్తు గా అక్రమ అరెస్ట్ చేయడం ప్రభుత్వ పిరికిపంద చర్య అని వారు అన్నారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం భూముల వేలం ఆపి విద్యార్థి సంఘం నాయకుల పై పెట్టిన కేసులను ఎత్తివేసి, అరెస్టు చేసిన వారందరిని బేసరత్తుగా వెంటనే విడుదల చేయాలని లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అందరినీ కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహించడానికి కూడా వెనకాడమని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎండి యాకుబ్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు అమీర్ ఎస్ఎఫ్ఐ తోరూర్ మండల అధ్యక్షులు కళ్యాణి ఆకాష్, మండల ఉపాధ్యక్షులు మహేష్ తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.



# సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డా.మురళీ నాయక్

**- ఈ పథకం నిరుపేదల కుటుంబలకు ఒక వరంఎమ్మెల్యే డా మురళీ నాయక్**






గూడూరు ప్రతినిధి ఏప్రిల్ 01 నిజం చెబుతాం గూడూరు మండలం కేంద్రాలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే డా. భూక్యా మురళీ నాయక్ ప్రారంభించారు.అనంతరం గూడూరు మండలానికి సంబందించిన (146) మంది లబ్ధిదారులకు రూ 14,616,936 విలువ గల కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చెక్కులను లబ్దిదారులకు అందజేసిన ఎమ్మెల్యే డా.మురళీ నాయక్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ పథకం నిరుపేదలకు ఒక వరమ్మన్నారుఏప్రభుత్వాలున్నా ఈ సన్న బియ్యం పథకాన్ని రద్దు చేయలేరు గూడూరు మండలంలో 30,865 మంది ప్రజలకు ఆరు కిలోల చొప్పున సన్నబియ్యం అందించనున్నట్లు తెలిపారు.ఇది చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయే పథకం. పేదవారి గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోవాలన్న సంకల్పంతో ఈ పథకాన్ని ప్రారంభించాం.పేదలు దొడ్డు బియ్యం తినలేరు.పీడీఎస్ బియ్యాన్ని మిల్లర్లు, దళారులు సైక్లింగ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రతి పేదవారి ఇంట ప్రతిరోజూ పండుగ జరగాలన్న ఆలోచనతో, పేద వారి కడుపు నింపాలన్న లక్ష్యంతో సన్నబియ్యం పంపిణీ ప్రారంభించాం.ఈ గడ్డ మీద నుంచి ప్రారంభించిన పథకాన్ని పౌర సరఫరాల శాఖ ద్వారా పకడ్బందీగా అమలు చేసి పేదవారికి అండగా ఉంటాంఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు, గ్రామ నాయకులు,అధికారులు, మాజీ ప్రజ ప్రతినిధులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# పంటలు ఎండిపోయి నష్ట పోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



తొర్రూరు ఏప్రిల్ 01(నిజం చెప్పుతాం) రాష్ట్ర ప్రభుత్వ అవగాహన రాహిత్యం వల్ల సరియైన సమయంలో సాగు నీళ్ళు విడుదల చేయకపోవడం వల్ల పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు అని ప్రభుత్వం క్షేత్ర స్థాయిలో ఎండిన పంట పొలాలు పరిశీలించి పంటలు ఎండిపోయి తీవ్రంగా నష్టపోయిన రైతులకు ఎకరాకు యాబైవేలు నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని బీజేపీ జనగామ జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాం మోహన్ రెడ్డి లు డిమాండ్ చేశారు.ఈరోజు తొర్రూరు మండలం కంఠాయపాలెం గ్రామం కస్నా తండా లో నీళ్ళు లేక పంటలు ఎండిపోయిన పంటపోలాలను బీజేపీ ప్రతినిధి బృందం పరిశీలించింది.ఈసందర్బంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాం మోహన్ రెడ్డిలు సంయుక్తంగా మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి గారికి వ్యవసాయం మీద అవగాహన లేకపోవడం వల్ల నియోజకవర్గం లో రైతాంగం తీవ్రంగా నష్టపోతోంది అని తెలిపారు.పాలకుర్తి నియోజకవర్గం లో రైతులకు ఒకవైపు దేవాదుల మరోవైపు శ్రీరాం సాగర్ జలాలు ప్రధాన నీటివనరు అని ఎమ్మెల్యే అవగాహనా రాహిత్యం , చేతకాని తనం వల్ల సరియైన సమయంలో సాగు నీళ్ళు విడుదల చేయకపోవడం వల్ల పంటలు ఎండిపోయి నియోజకవర్గం లో రైతాంగం తీవ్రంగా నష్టపోయింది అని ఆవేదన వ్యక్తం చేశారు.శాసన సభలో పాలకుర్తి ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి ఏనాడూ రైతుల గురించి,రైతుల సమస్యల గురించి మాట్లాడ లేదన ఎద్దేవా చేశారు.పాలకుర్తి నియోజకవర్గంలో పంటలు ఎండిపోయిన రైతులకు ఎమ్మెల్యే తమ సొంత డబ్బులు చెల్లించి ఆదుకోవాలని అని డిమాండ్ చేశారు.పంటలు ఎండిపోయి తీవ్రంగా నష్టపోతున్న రైతులకు న్యాయం చేసే వరకు బీజేపీ పోరాటం చేస్తుందని తెలిపారు.ఈకార్యక్రమంలో బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జిల్లా, మండల నాయకులు రంగు రాములు,కొలుపుల శంకర్, పల్లె కుమార్ , రచ్చ కుమార్,భాగాల నవీన్ రెడ్డి, బొచ్చు సురేష్,పైండ్ల రాజేష్, నూనె అనిల్,బి.సుధాకర్,కాగు నవీన్,,విష్ణు, కుమ్మరికుంట్ల శివ, పప్పుశెట్టి సంతోష్,గంధం రాజు,నూకల నవీన్, శీలం శ్రీనాథ్,భాస్కరా చారి, సందీప్, మహేష్, శ్రీకాంత్, నరేష్,సాగర్, తదితరులు పాల్గొన్నారు.

# కొత్తూరు నేషనల్ బైపాస్ లో టీ నీ పర్యవేక్షిస్తున కన్స్యూమర్ ఆక్టివిస్ట్ ప్రవీణ

**- ప్రవీణ సి సి ఐ స్టేట్ జనరల్ సెక్రటరీ**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 1 (నిజం చెపుతాం)నేడు షాద్ నగర్ బై పాస్ టీ పాయింట్ దగ్గర అకస్మిక తనిఖీ చేసిన తెలంగాణ స్టేట్ కన్స్యూమర్ జనరల్ సెక్రెటరీ ప్రవీణ,టీమ్స్ కిలో కల్తీ ఎలా ఉందో అలాగే టీ పౌడర్ తీసుకొని వాటర్ లో పర్యవేక్షిస్తూ టీలో 20% కలిసి ఉందని గుర్తించి ఉండాలని ఎక్కువ కలుస్తుందని పర్యవేక్షణలో తెలిసింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డిస్టిక్ కన్స్యూమర్ కమిషన్ మీడియేటర్ డి. గోపాల్ నారాయణ. కన్స్యూమర్ యాక్టివేషన్ డాక్టర్ వెంకన్న బాబు మరియు నాగర్ కర్నూల్ కన్స్యూమర్ ఆక్టివిస్ట్ ప్రవీణ పాల్గొని టీ పౌడర్ పర్యవేక్షించి టీ కొట్టు యజమానులు కొనుగోలు లు జాగ్రత్త గా ఉండాలని తెలియజేయడం జరిగింది.

# అక్రమ అరెస్టులతో ఉద్యమలను ఆపలేరు

**- ఈ ముందస్తు అరెస్టులను సిపిఎం షాద్ నగర్ డివిజన్ కమిటీ ఖండిస్తుంది**




షాద్ నగర్ నిజం చెపుతాం ఏప్రిల్ 1హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (%ఎజఖ%) 400 ఎకరాల భూమి అమ్మకాన్ని ఆపాలని పోరాడుతుంటే ఆ విద్యార్థులను ముందస్తు అరెస్టు చేయడం దుర్మార్గం అని సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి ఎన్ రాజు అన్నారు ఈరోజు సిపిఎం పార్టీ మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఉన్న భూములను కాపాడాలని చలో సెంట్రల్ యూనివర్సిటీ కార్యక్రమాన్ని పోలీసులు ముందస్తు అరెస్టు చేయడానికి వారు తీవ్రంగా విమర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గత తెరాస ప్రభుత్వం పదేళ్ల పాలనలో వేల కోట్ల రూపాయల అప్పులు చేసి అభివృద్ధికి కాకుండా ఖర్చులకు దారి మళ్లించి ఇప్పుడు నా కాంగ్రెస్ ప్రభుత్వం ఆ అప్పుల భారం తట్టుకోలేక కాంగ్రెస్ ప్రభుత్వం భూములు అమ్ముతూ ప్రజలను మోసం చేస్తుంది ప్రయత్నం చేస్తుంది భవిష్యత్ తరాలను దృష్టిలో పెంచుకొని సెంట్రల్ యూనివర్సిటీ ని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది కాబట్టి యూనివర్సిటీ భూములను కాపాడడం కోసం ప్రజలు ప్రజాసంఘాలు విద్యావంతులు మేధావులు ఐక్యంగా పోరాటాలు నిర్వహించి యూనివర్సిటీ భూములను కాపాడే విధంగా పోరాటాలు నిర్వహిస్తారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు శ్రీను నాయక్ ఈశ్వర్ రాయి కంటి గోపాల్ తదితరులు అరెస్టు చేసిన వారిలో ఉన్నారు..

# పేదవారి కళ్ళలో ఆనందం చూడటమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం...

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**
**- నర్సింగపూర్ లో ఉచిత సన్నం పంపిణి ప్రారంభం**



చందుర్తి ఏప్రిల్ 1(నిజం న్యూస్):పేదవారి కళ్ళలో ఆనందం చూడడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.. మంగళవారం చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా పేద ప్రజలకు పంపిణీ చేస్తున్న ఉచిత సన్నబియ్యం పథకాన్ని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రారంభించారు.. ప్రభుత్వ విప్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజలకు అందించే దొడ్డు బియ్యానికి బదులు సన్నబియ్యం అందించాలని ఒక దృఢ సంకల్పంతో రాష్ట్రంలో మేనిఫెస్టోలో చెప్పకుండా ఈ పథకాన్ని అమలు చేయడం జరిగిందని తెలిపారు.. నేడూ జిల్లాలో మొట్టమొదటి సరిగా నర్సింగాపూర్ గ్రామంలో అమలు చేయడం జరిగిందన్నారు.. ఆనాడు ప్రజాపాలన పథకాన్ని కూడా మొట్టమొదలు నర్సింగాపూర్ గ్రామంలో ప్రారంభించినట్లు తెలిపారు.. గతంలో దొడ్డు బియ్యం మెత్తగా ఉంటుందని మధ్య దళారులకు అమ్మి వారు దానిని రీసైక్లింగ్ చేసి మళ్లీ మనకు అమ్మిన పరిస్థితి ఉండేది అన్నారు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ పరిస్థితులన్నీ చూసి పేద ప్రజలందరికీ ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు పై దేశంలోనే మొట్టమొదటిసారిగా తెలంగాణ రాష్ట్రంలో ఆరు కిలోల సన్నంబి అని పంపిణీ చేయడం జరుగుతుందన్నారు... దేశంలో పేద ప్రజలకు ఉపయోగపడే ప్రతి ఒక్క పథకాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రారంభించేసిందని, ఉపాధి హామీ పథకాన్ని, గరీబి హటావో, ఇందిరమ్మ ఇల్లు, భూములేని వారికి పోడు భూములు, బ్యాంకుల జాతీయకరణ లాంటి అనేక సంక్షేమ పథకాలను పేదవారి కోసం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేసిందన్నారు... ఎన్ని పేదలకు ఉపయోగపడే కార్యక్రమాలు తీసుకున్న వాటన్నింటినీ కేవలం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ మాత్రమే ప్రారంభించిందని అన్నారు.. ఆనాడు స్వతంత్రం వచ్చిన తొలినాళ్లలో 15 వేల గ్రామాల్లో మాత్రమే కరెంటు సదుపాయం ఉండగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నేడు ప్రతి ఇంటికి కరెంటును అందించడం జరిగిందని తెలిపారు.. రైతులను రాజుగా చేయాలని ఆనాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉచిత కరెంటు ప్రారంభించారని, ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించింది కాంగ్రెస్ పార్టీ అన్నారు..మన ప్రాంతంలో ఆనాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి మల్యాల ప్రాంతానికి తీసుకువచ్చి 1737 కోట్లతో శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు పనులను ప్రారంభించడం జరిగిందని ఆనాటి నుండి గత పాలకులు మన ప్రాంత ప్రాజెక్టులను పడవ పడేలా చేశారని, గతంలో రుద్రంగి చందుర్తి ఫజుల్ నగర్ ప్రాజెక్టులను 2009 పూర్వమే పూర్తి చేశామని తెలిపారు.. మీ దీవెనల వల్ల ఎమ్మెల్యేగా గెలిచి ప్రభుత్వము వచ్చాక మళ్ళీ కలికోట సూరమ్మ చెరువు రిజర్వాయర్, మర్రిపల్లి రిజర్వాయర్ పనులను ముమ్మరంగా కొనసాగుతున్నయని, సనుగుల దగ్గర లచ్చపేట తండకు వెళ్లే కాలువ పనులు, ఎర్ర చెరువు పటేల్ చెరువు, అసిరెడ్డిపల్లి కొచ్చేరుకు నీటిని తీసుకువచ్చే పనులు ప్రారంభించడం జరుగుతుందన్నారు... గతంలో రోడ్డు ఎక్కితే గాని రైతన్నకి నీటిని విడుదల చేసే పరిస్థితి ఉందని కానీ ప్రజా ప్రభుత్వంలో రైతు అడగకముందే నీటిని విడుదల చేయడం జరుగుతుందన్నారు.. ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుందని ఇందులో భాగంగా మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ 10 లక్షల పెంపు, ఇందిరమ్మ ఇల్లు, రైతు రుణమాఫీ, 500 కి సిలిండర్, గల్ఫ్ లో మరణించిన కార్మికులకు ఐదు లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వడం జరుగుతుందన్నారు... వేములవాడ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లడానికి కృషి చేస్తున్నానీ మొన్నటి రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇంచుమించు ఎనిమిది మంది మంత్రుల చేతుల మీదుగా 1000 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు.. రాష్ట్ర ప్రభుత్వం ఒక సాహసోపేతమైన నిర్ణయం తీసుకొని బీసీ కులగణన చేసి బీసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం జరిగిందని అలాగే 30 సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న ఎస్సీ వర్గీకరణ చేయడం జరిగిందని ఈ రెండు చారిత్రాత్మక బిల్లులో భాగస్వామ్యం కావడం అదృష్టంగా భావిస్తున్నాను అని తెలిపారు.. రాజకీయంగా జన్మనిచ్చిన చందుర్తి మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని పేర్కొన్నారు..

# సింగపూర్లో డీకే అరుణను కలిసిన ప్రవసా భారతీయులు



చందుర్తి ఏప్రిల్ 1(నిజం న్యూస్):భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ మూడు రోజుల పర్యటనలో భాగం గా సింగపూర్ వెళ్లారు. సింగపూర్ లో నివసిస్తున్న ఉమ్మడి కరీంనగర్ జిల్లా కు చెందిన ప్రవసా భారతీయులు మంగళవారం డీకే అరుణకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆమెను ప్రవసా భారతీయులు శాలువా తో సన్మానించారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా కొడిమ్యాల కు చెందిన భైరి రవి మాట్లాడుతూ, పలు అభివృద్ధి విషయాలపై చర్చించమని, సింగపూర్ ప్రవాసియులు 100 మందికి పైగా కలిశామని తెలిపారు. ఈ సందర్భంగా కరీంనగర్- జగిత్యాల నాలుగులైన్ల రోడ్డు పూర్తి చేయించాలని కోరినట్లు తెలిపారు. కొండగట్టు మరియు వేములవాడ ఆలయలను మరింత అభివృద్ధి చేయాలని కోరామన్నారు. ఎన్టీఎస్ తెలుగు సమాజం అధ్యక్షుడు బొమ్మరెడ్డి, శ్రీనివాసరెడ్డి, మా జీ ప్రెజిడెంట్ కోటీరెడ్డి, ఎన్నారైలు భైరి రవి, జితేందర్ రెడ్డి, సమ్మయ్య, విక్రం, విజయ్, మహేష్, శ్రీనివాస్, సురేష్, కిరణ్, ప్రసాద్, భూమేష్, సాయి ఉన్నారు.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం - షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



కేశంపేట ఏప్రిల్ 01(నిజం చెపుతాం) కేశంపేట మండల కేంద్రంలో ఈ రోజు ఉదయం సన్నబియ్యం పంపిణీ పథకాన్ని షాద్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ పథకంలో భాగంగా కేశంపేట్ మండల కేంద్రంలోని రేషన్ షాప్ వద్ద రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...దేశంలో ఎక్కడ లేని విధంగా సన్న బియ్యం పంపిణీ చేసే కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టడం గర్వించదగ్గ విషయం అని పేర్కోన్నారు. ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడం మా ప్రభుత్వ ఉద్దేశం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గూడా వీరేశం, బ్లాక్ అధ్యక్షులు జగదీశ్వర్, మాజీ జడ్పీటీసీ విశాల శ్రవణ్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యాదయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రమేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీధర్ రెడ్డి, బీసా కరుణాకర్ రెడ్డి, సురేష్ రెడ్డి, పర్వతాలు, రామ్ రెడ్డి, బిసి సెల్ అధ్యక్షులు రావుల పెంటయ్య , కోడూరు రాములు, పల్లె ఆనంద్, మరియు వ్యవసాయ కమిటీ డైరెక్టర్లు కర్ణాకర్ రెడ్డి , భాస్కర్ గౌడ్ ,ఎస్ సి సెల్ అధ్యక్షులు భాస్కర్, ఎస్టీ సెల్ అధ్యక్షులు రూప్ల నాయక్ , మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గిరి యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ప్రకాశ్, యువజన ఉపాధ్యక్షులు ఆవ రాఘవేందర్, మహిళా నాయకురాలు అనసూయ, రేణుక, నర్సమ్మ, చెన్నమ్మ, ముత్యాలమ్మ, పాండు, నాగేష్, పవన్ కుమార్,శ్రీకాంత్ రెడ్డి, నరసింహ, ప్రకాశ్ చారి, వెంకటేష్, భీమయ్య, సురేష్,లింగం, మల్లేష్ గౌడ్, మల్లేష్, రాజేష్, సచిన్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ భూముల వేలం పాటకి నిరసన ప్రదర్శన మద్దతు అక్రమ అరెస్ట్ లు..

శేరిలింగంపల్లి, ఏప్రిల్ 01 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - మంగళవారం రోజు భారతీయ జనతా పార్టీ నాయకులందరినీ మియాపూర్ పోలీస్ స్టేషన్ లో అక్రమ అరెస్టులు చేయడం జరిగింది రెండు రోజుల నుండి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాల భూమిని ప్రభుత్వానికి చెందిందని అక్రమంగా ఆ భూమిని బుల్డోజర్లతో క్లీన్ చేస్తున్నందుకు అది యూనివర్సిటీ స్థలం అని చెప్పి హెచ్ సీ యు విద్యార్థులు దాన్ని వ్యతిరేకిస్తూ ఉంటే మద్దతు తెలపటానికి మంగళ వారం రోజు హెచ్ సీ యు సందర్శనానికి బయలుదేరుతున్న బిజెపి కార్యకర్తలని అక్రమ అరెస్టు చేసినందుకు నిరసిస్తున్నాము అని తెలిపారు.మియాపూర్ డివిజన్ అధ్యక్షుడు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్, జిల్లా నాయకులు హరికృష్ణ, గుండె గణేష్ ముదిరాజ్, విజేందర్ సింగ్, ప్రభాకర్, గంగారం మల్లేష్, పాపయ్య, డేవిడ్, రవికాంత్, ముఖేష్, కే ప్రసాద్, వారిని, ముందస్తు అరెస్టు లు చేశారు.

# నూతనంగా ఎన్నికైన బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్ రావు ను సన్మానించిన కార్వాన్ కాంగ్రెస్ నేతలు...

గండిపేట్, ఏప్రిల్ 1 (నిజం చెపుతాం): నూతనంగా ఎన్నికైన సిటీ సివిల్ కోర్ట్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్ అడ్వకేట్ ను కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. సన్మానించిన వారిలో కాంగ్రెస్ నాయకులు పసుపు నూరి శ్రీనివాసరావు, ఆకుల చంద్రశేఖర్, చంటిబాబు, వినోద్, బిజ్జ దుర్గాప్రసాద్, సంతోష్ గౌడ్ ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిటి సివిల్ కోర్టు బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన ఆకుల శ్రీనివాస్ ను అభినందిస్తూ న్యాయ రంగంలో ఆయన మరింత సేవలు పురోగమించాలని వారు ఆకాంక్షించారు.



# సన్న బియ్యం పంపిణీలో కాంగ్రెస్ పార్టీ నాయకులు

మాడ్గుల ఏప్రిల్ 01(నిజం చెపుతాం): కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో పేదలకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం సంక్షేమ పథకం కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఏప్రిల్ 1న ప్రారంభించిన విషయం విదితమమే. అందులో భాగంగా మాడ్గుల మండలంలోని కోల్కులపల్లిలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కిషన్ రెడ్డి, నర్సంపల్లిలో తాజా మాజీ సర్పంచ్ హనుమ నాయక్, మాడ్గుల మండల కేంద్రంలో ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పల్లె జంగయ్య గౌడ్, మాజీ ఎంపీటీసీ దేవయ్య గౌడ్, మాజీ ఉపసర్పంచ్ అన్నేపాక (మిద్దె) రాములు, ఎమ్మె శ్రీను, ఎమ్మె బీరయ్య, మక్తాల కృష్ణయ్య గౌడ్,రేవంత్ మిత్రమండలి అధ్యక్షుడు జింకల భాస్కర్, హుస్సేన్,ఇర్విన్ లో, బొడ్డు యాదయ్య, పగడాల కొండయ్య,బొడ్డు శంకర్,పాలకూర్ల శ్రీను, దళపతి గౌడ్, మామిడి శివ,బి కోటయ్య,సయ్యద్ మీర్,వీరితో పాటు మండలంలోని ఆయా గ్రామాలలో అధికార పార్టీ నాయకులు పాల్గొని సన్నబియాని రేషన్ కార్డు దారులకు అందజేసినట్లు ఆయా గ్రామాల నాయకులు తెలిపారు .



# ఘనంగా శ్రీనివాస కళ్యాణ మహోత్సవం...





గండిపేట్, ఏప్రిల్ 1 (నిజం చెపుతాం): శ్రీరామనవమి పండుగ పురస్కరించుకుని వసంత నవరాత్రుల బ్రహ్మోత్సవాలు లంగర్ హౌస్ సంఘం రామాలయంలో మఠాధిపతి శ్రీ రాహుల్ దాస్ బాబా ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. మంగళవారం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీనివాస కళ్యాణం వేద పండితులు రాజనర్సింహ చారి ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. అనంతరం స్వామివారిని గరుడ వాహనంపై లంగర్ హౌస్ లో పురవీధులలో ఊరేగించారు. ఊరేగింపులో స్థానికులు స్వామివారిని దర్శించుకుని మంగళారతులు పట్టారు. కళ్యాణ మహోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, స్వామివారి ఊరేగింపులో లింగారెడ్డి, ఇంద్రసేనారెడ్డి, పూర్ణచందర్రావు, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో ఇచ్చిన హామీలు కాంగ్రెస్ పార్టీ అమలు చేయలేదు..

- వంద రోజుల్లో అమలు చేస్తామని.
- 15 నెలలు గడిచిపోయిన వాగ్దానాలు నెరవేర్చలేదు..
- ప్రజలకు మాయమాటలు చెప్పి, గ్యారంటీలు ఇచ్చి మాట తప్పిన - ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఉ పముఖ్యమంత్రి బట్టి విక్రమార్క పై కేసు నమోదు చేయాలి..
- బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణ పోలీస్ స్టేషన్లో దరఖాస్తు సమర్పణ..

భద్రాచలం ఏప్రిల్ 1(నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:తెలంగాణ రాష్ట్రంలో ఆనాడు పిసిసి ప్రెసిడెంట్ గా ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. సీఎల్పీ లీడర్ గా ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క గ్యారంటీ కార్డుల మీద సంతకాలు పెట్టి.ప్రజలకు పంచి వంద రోజుల్లో హామీలు నెరవేరుస్తామని హామీ ఇచ్చి15 నెల గడుస్తున్నా హామీల అమలు చేయడంలో విఫలమయ్యారని. ప్రజల్ని మోసం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క పై కేసు నమోదు చేయాలని భద్రాచలం పట్టణ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్లో దరఖాస్తు సమర్పించారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గ నాయకులు మానే రామకృష్ణ, మండల పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్, కో కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు, సీనియర్ నాయకులు కొల్లం జయ ప్రేమ్ కుమార్, గుంజ ఏడుకొండలు, పార్టీ నాయకులు కాపుల సూరిబాబు, తాంద్ర ప్రసాద్, యువజన నాయకులు కీసరి యువరాజు, కొల్లిపాక శివ, సోషల్ మీడియా నాయకులు ఇమంది నాగేశ్వరరావు, రావూరి రవి కిరణ్, నాయకులు కావూరి సీతామహాలక్ష్మి, పూజల లక్ష్మి, ఏలూరు ప్రియాంక తదితరులు ఉన్నారు.



# సన్నబియ్యం పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం

భద్రాచలం ఏప్రిల్ 1 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం మండలంలో రాష్ట్ర గిరిజన సహకార సంస్థ ఆధ్వర్యంలో సన్నబియ్యం పథకం పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు,రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,పేదప్రజలకు పోష్టకాహారం అందించాలని ఉద్దేశంతో మంగళవారంనుంచి ప్రతి ఒక్క



రేషన్ షాపుల్లో సన్నబియ్యాన్ని భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు,చేతుల మీదు పేదప్రజలకు పంపిణీ ప్రారంభించారు.ఇది పేద ప్రజల ప్రభుత్వం అని మరో మారు నిరూపించారని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లాంఛనంగా ప్రారంభించిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం

- ముష్టికుంట్ల గ్రామంలో పంపిణీ లో పాల్గొన్న తాహసిల్దార్,
- లక్ష్మీపురం గ్రామంలో పంపిణీ చేసిన గ్రామ నాయకులు
- పేద ప్రజల కళ్ళలో ఆనందం

బోనకల్ ,ఏప్రిల్ 01. నిజం చెపుతాం:మండల పరిధి ముస్టికుంట్లలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం కార్యక్రమాన్ని , లంచనంగా మంగళవారం ముష్టికుంట్ల రేషన్ డీలర్ బంధం అచ్చయ్య షాప్ లో మండల తహసీల్దార్ అన్నిశెట్టి పున్నం చందర్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ మైథిలి ప్రారంభించడం జరిగినది.తహసీల్దార్ మాట్లాడుతూ, ప్రజా ప్రయోజనాలు దృష్ట్యా ప్రభుత్వం సబ్సిడీ మీద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మొదలుపెట్టిందని వీటిని ఎవరు అమ్మకుండా చర్యలు తీసుకుంటామని, ప్రతి ఒక్కరూ సన్నబియ్యాన్ని వండుకొని తినాలని, ఉచితంగా పంపిణీ చేసే బియ్యాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, ఆయన సూచించారు,లక్ష్మీపురం గ్రామంలో రేషన్ డీలర్ గూడ్డురి సతీష్, చౌక దుకాణాల కేంద్రం నందు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామారావు, మాజీ సర్పంచ్ నన్నక నాగేశ్వరరావు లక్ష్మి. టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జునరావు, సిపిఎం పార్టీ అధ్యక్షులు, గుడ్డురి వెంకట నరసయ్య, సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామంలో ప్రజలు ప్రతి ఒక్కరు ఈ యొక్క





సన్నబియాన్ని, వినియోగించుకోవాలని వారు ప్రజలకు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో, పత్తి రాధాకృష్ణ, మురళి, సత్యవతి, గోవిందరావు చింతల, నల్లమోతు సురేష్, రాజేష్, మర్రి జ్ఞానయ్య, సీతారాములు,ఎస్కె హుసేన్, పిల్లలమర్రి నాగేశ్వరరావు, ఎంపీటీసీలు, వార్డ్ నెంబర్లు,గ్రామ పెద్దలు, స్త్రీలు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.

# సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి





- భద్రాచలం,ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు

చర్ల,ఏప్రిల్ 01,(నిజం చెపుతాం)ప్రభుత్వ ఫలాలను ప్రజలు అందిపుచ్చుకోవాలని భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు పేర్కొన్నారు... తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదల ఆకాంక్షను నెరవేర్చే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని అందులో భాగంగా నేటి నుంచి ప్రజలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టిందని అన్నారు.ఇటువంటి ప్రభుత్వ ఫలాలను ప్రజలు అందిపుచ్చుకోవాలని అన్నారు.అనంతరం చర్ల మండలంలోని సుబ్బంపేట గ్రామ పంచాయతీ పరిధిలో సన్న బియ్యం కార్యక్రమం ప్రారంభించారు.. సన్న బియ్యం సరఫరాలు ఎటువంటి అవకతవకలకు చోటు ఇవ్వకూడదు పకడ్బందీగా అమలు చేయాలని సివిల్ సప్లై డిటి గుండు రాజు పేర్కొన్నారుచర్ల మండలంలో మొత్తం 23 షాపులు రేషన్ కార్డులు 12,854 కలవు,మరియు 2518.38 క్వింటల్ సన్న బియ్యం సరఫరా చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిసిసి డివిజనల్ మేనేజర్ కొడిపె సమ్మయ్య,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాల కలేనా?

- ఈ ఏడాదైనా చర్లకు డిగ్రీ కళాశాల వచ్చేనా?
- నీటి మూటలుగానే పాలకుల హామీలు
- ఏజెన్సీ విద్యార్థులకు అందని డిగ్రీ చదువులు
- సుదూర ప్రాంతానికి వెళ్లి చదువుకుంటున్న విద్యార్థులు

ఏజెన్సీ ప్రాంత విద్యార్థులకు డిగ్రీ చదువులు అందని ద్రాక్షగానే మిగిలియి.డిగ్రీ కళాశాల కోసం ఏళ్ళుగా ఎదురు చూసిన ఎటువంటి ఫలితం లేదనే చెప్పాలి.పాలకులు సైతం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నీటి మూటలుగానే మిగిలాయి.దీంతో డిగ్రీ చదువులకు అవకాశం లేక చాలామంది విద్యార్థులు ఇంటర్ చదువుల తోటి చదువులకు ముగింపు పలుకుతున్నారు చదవాలని ఆసక్తి ఉన్నప్పటికీ దాదాపు 55 కిలోమీటర్ల దూరంలో భద్రాచలం ఉండడం అక్కడే డిగ్రీ కళాశాల ఉండడం వెళ్లి రావడానికి స్తోమత లేకపోవడం విద్యార్థులకు శాపంగా మారిందనే చెప్పాలి.ఇదిలా ఉంటే డిగ్రీ చదువుల నిమిత్తం ఇటు చర్ల మండలం తో పాటు అటు ములుగు జిల్లా వెంకటాపురం మండలం నుండి విద్యార్థులు సుదూర ప్రాంతాలకు వెళ్లి చదువులు సాగిస్తున్నారు.

## నీటి మూటలుగానే పాలకుల హామీలు...

ఎన్నికల ముందు చర్లకు డిగ్రీ కళాశాల తీసుకొస్తామని చెప్పిన పాలకులు ప్రస్తుతం నోరు మెదపడం లేదు..భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు సైతం అసెంబ్లీ ఎన్నికల ముందు పలుమార్లు చర్లకు డిగ్రీ కళాశాల తీసుకొస్తానని చెప్పినప్పటికీ నేటికీ ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని చెప్పాలి.స్థానికులు, విద్యార్థుల తల్లిదండ్రులు సైతం డిగ్రీ కళశాల కావాలంటూ వినతిపత్రాలు ఇచ్చినప్పటికి ఎటువంటి ఉ పయోగం లేదు దీంతో పాలకుల మాటలు సైతం నీటి మూటలుగానే మిగిలిపోయాయనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి..

## తక్షణమే చర్లలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి :దొడ్డి తాతారావు టిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్...



డిగ్రీ కళాశాల లేక పై చదువుల నిరుపేద విద్యార్థులు చదువులకు దూరమవుతున్నారు... సుదూర ప్రాంతాలకు వెళ్లి చదువుకునే స్తోమత లేక నానా ఇబ్బందులు పడుతున్నారని,ఇంటర్ తోటే చదువులు ఆపేసి పరిస్థితులు నెలకొన్నాయని,ఆర్థిక స్తోమత లేక విద్యార్థులు డిగ్రీ చదువుల వైపు ఆసక్తి చూపడం లేదని పాలకులు స్పందించి ఇచ్చిన హామీని తక్షణమే నెరవేర్చాలి.చర్లలో కళాశాల ఏర్పాటు చేయాలి

## పాలకులు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి : కొండ కౌశిక్, బహుజన సమాజ్ పార్టీ చర్ల మండల అధ్యక్షులు...



పాలకులు హామీ ఇచ్చిన విధంగా చర్లలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి... డిగ్రీ కళాశాల లేక పేద విద్యార్థులు ప్రైవేట్ డిగ్రీ కళాశాలను ఆశ్రయించే పరిస్థితులు నెలకొన్నాయి.. పేద విద్యార్థుల అవసరాలను ఆసరాగా ఫీజుల పేరిట నిలువునా దోచుకుంటున్నారు. దీంతో నిరుపేద విద్యార్థులు చదువులు మానేసి కూలీ బాట పడుతున్నారు...

# జానపహాడ్‌లో సన్న బియ్యం పంపిణీ ప్రారంభం

పాలకవీడు ఏప్రిల్ 1,నిజం చెపుతాం న్యూస్:తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం లో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్నబియ్యం పథకం లో భాగంగా జాన్ పహాడ్ గ్రామం రేషన్ షాపులో పేద మహిళలకు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్న పాలకవీడు మండల తాసిల్దార్ కమలాకర్, మార్కెట్



యార్డ్ చైర్మన్ విజయలక్ష్మి %ద%నరసింహారావు ,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్ వి.సుబ్బారావుమాజీ జెడ్పిటిసి మోతిలాల్ నాయక్,మాజీ ఎంపీపీ గోపాల్ నాయక్ గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాసరావు మహిళా కాంగ్రెస్ జ్యోతి బీసీ సెల్ నాగయ్య యూత్ కాంగ్రెస్ వెచ్చల శ్రీకాంత్ అంబటి శేషు ఎస్కె షరీఫ్ మల్లేష్ చంటి ముఖ్య కార్యకర్తలు రేషన్ డీలర్ సురేష్ పాల్గొన్నారు.

# సన్నబియ్యం పంపిణీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే



**- తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు**

తుంగతుర్తి ఏప్రిల్ 1 నిజం చెపుతాంభారతదేశంలోనే తెలంగాణ రాష్ట్రం మొట్టమొదటిసారిగా పంపిణీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు మంగళవారం మండల పరిధిలోని వెలుగుపల్లి గ్రామంలోని రేషన్ షాపులో పేదలకు సన్నబియ్యం పంపిణీ చేసి మాట్లాడారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు పేద ప్రజల ప్రయోజనాల దృష్ట్యా క్వాలిటీ సన్న బియ్యం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు. గ్రామాల్లోని పేద ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రస్తుతం 1400 కోట్ల మేరకు అభివృద్ధి పనులు చేసినట్లు పేర్కొన్నారు. నిరుద్యోగులకు ఉ ద్యోగ అవకాశాలు కల్పించడం, నిరుద్యోగులు తమ కాళ్లపై నిలబడే విధంగా రాజీవ్ వికాస పథకం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టడం గర్వించదగ్గ విషయమని అన్నారు. రామన్న రోజులో నియోజకవర్గానికి 3500 పైచిలుకు ఇందిరమ్మ ఇల్లు పంపిణీ జరగనున్నట్లు తెలిపారు. సంస్థ గత ఎన్నికలు కాంగ్రెస్ పార్టీ గెలుపు మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఐకమత్యంతో పనిచేయాలని కోరారు. సన్న బియ్యం పంపిణీలు అవకతకలు ఏర్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ కమిటీ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్, పిసిసి నాయకులు గుడిపాటి నరసయ్య మార్కెట్ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న మండల పార్టీ అధ్యక్షులు దొంగలు గోవర్ధన్, కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు దాయం ఝాన్సీ రెడ్డి, తాసిల్దార్ దయానంద్ ఎంపీడీవో శేషు కాంగ్రెస్ పార్టీ నాయకులు వాసా వెంకన్న దాసరి శ్రీను నాగరాజు కోడి సైదులు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# బూరుగడ్డ దేవాలయంలో పంచామృతం అభిషేకం కార్యక్రమం

హుజూర్ నగర్ ఏప్రిల్ 1 నిజం చెపుతాం న్యూస్ బూరుగడ్డ శ్రీ ఆది వరాహ లక్ష్మి నరసింహ వేణుగోపాల స్వామి దివ్య క్షేత్రములో క్షేత్రపాలకుడు శ్రీ ఆంజనేయ స్వామివారికి పంచామృత అభిషేకము, 108 తమల పాకులచే ఆకుపూజ, గంధ సింధూరము, పానకం, వడపప్పు, పండ్లు నారికేళము, పులిహోర వడమాల, ప్రసాద నివేదనలతో పూలదండ అలంకరణ సహిత పూజా కార్యక్రమమును గంటలకు జరిగినదిఈ కార్యక్రమానికి సహకరించినవారు గోపగాని యాదగిరి ధర్మపత్ని మాధవి లత దంపతులు. మామునూరి వెంకటేశ్వర్లు ధర్మపత్ని రాణి దంపతులు,ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యరగాని గురువయ్య, ధర్మకర్తలు:- గంధం అంజయ్య, తిపిరిశెట్టి హరీష్ కుమార్. వేముల నరసింహారావు. కోలా కృష్ణ ప్రసాద్. పెనుబెల్లి హనుమంతరావు. మేరిగా కవిత, మరియు ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణ రావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారా చార్యులు, మరియు శ్రీనివాసరావు. ప్రదీప్. సంతోష్. వీరస్వామి. కుమార్. ముడుంబై లక్ష్మిఅరుణమ్మ అనన్య.



పల్లవి చరణ్య లక్ష్మీనరసమ్మమరియు లిఆలయ సిబ్బంది అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

# 400 ఎకరాల భూమిని వేలం వేయడాన్ని ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలి

**- సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్**

తుంగతుర్తి ఏప్రిల్ 1నిజం చెపుతాంహైదరాబాదులోని సెంట్రల్ యూనివర్సిటీలోని 400 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం వేలం వేయడాన్ని సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ అన్నారు ఈరోజు తుంగతుర్తి మండలం లోని వివిన్ భవనంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ సెంట్రల్ యూనివర్సిటీలోని 400 ఎకరాల భూమిని చదును చేసి రాష్ట్ర ప్రభుత్వం వేలం వేయాలని నిర్ణయించుకోవడం మంచి పద్ధతి కాదని ఇప్పటికే సిపిఎం పార్టీ పలు విధాలుగా నిరసన వ్యక్తం చేస్తుందని అన్నారు ఈరోజు జిల్లాలో అన్ని మండల కేంద్రాలలో సిపిఎం పార్టీ శ్రేణులను ముందస్తు అరెస్టు చేయడం జరిగిందని ఇది చట్ట వ్యతిరేకమని ప్రశ్నించే గొంతుకలను నివారించడం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నప్పుడు సిపిఎం పార్టీ వ్యతిరేకిస్తుందని అన్నారు ఈరోజు సిపిఎం పార్టీ నాయకత్వాన్ని ఎక్కడకక్కడ అరెస్టు చేయడం యూనివర్సిటీలోని భూమిని వేలం నిరసిస్తూ రేపు సిపిఎం పార్టీ పిలుపుమేరకు అన్ని మండల కేంద్రాల్లో నిరసన ఉంటుంది కావున రేపు తుంగతుర్తి మండల కేంద్రంలో జరిగే నిరసన కార్యక్రమానికి సిపిఎం పార్టీ కార్యకర్తలు మేధావులు ఇతర నాయకులు హాజరై ప్రభుత్వ భూమిని కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు

# ప్రతి పేదవారి ఇంటికి సన్నబియ్యం

**- కాంగ్రెస్ పార్టీ నాయకులకు దాయం ఝాన్సీ రాజిరెడ్డి**

తుంగతుర్తి, ఏప్రిల్ 1 నిజం చెపుతాంప్రతి పేదవారి ఇంటికి సన్నబియ్యం చేరాలనే సంకల్పంతో సీఎం రేవంత్ రెడ్డి ఈ పథకానికి శ్రీకారం చుట్టారని కాంగ్రెస్ పార్టీ నాయకురాలు దాయం ఝాన్సీ రాజిరెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని వెంపటి గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నం బియ్యం కార్యక్రమాన్ని స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ప్రతి పేదవారి ఇంటికి సన్నబియ్యం అందాలని, పేదవారికి పట్టెడన్నం పెట్టాలన్న గొప్ప ఆలోచనతో సన్న బియ్యం పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారని అన్నారు. ఈ పథకం ద్వారా అర్హత గల కుటుంబాలకు నాణ్యమైన బియ్యాన్ని ఉచితంగా పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని, ప్రతి పేద కుటుంబం ఆకలికి గురికాకుండా, పోషకాహారాన్ని సమృద్ధిగా అందుకునేలా ఈ పథకం



రూపొందించబడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ పులుగుజ్జ యాకయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సూదగాని రాజయ్య, మాజీ ఉపసర్పంచ్ భాష బోయిన వెంకన్న, డీలర్ అబ్బ గాని వెంకన్న , లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# విగ్రహాల ప్రారంభోత్సవ కమిటీ అధ్యక్షులుగా శోభన్ బాబు ఎన్నిక

తుంగతుర్తి ఏప్రిల్ 1 నిజం చెపుతాంనాగారం మండల పరిధిలోని పస్నూర్ గ్రామములో డా,బి.అర్ అంబేడ్కర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల ప్రారంబోచవ కమిటీ ఫౌండర్%డ%చైర్మన్ఎం.అర్.పి.ఎస్ రాష్ట్ర కళామండలి అధ్యక్షులు డా:మల్లేపాక అనిల్ కుమార్ మాదిగ ఆధ్వర్యంలో కమిటీ వేయడం జరిగింది. అధ్యక్షులుగ పత్తేపురం శోభన్ బబుప్రధానకార్యదర్శిపంది శ్రీనుఉపాధ్యక్షులునరాల అశోక్, వుటుకురి.గోవర్దన్, మళ్లేపాక.కృష్ణ, మళ్లేపాక దశరథ, కోశాధికారిగా మాల్లేపాక సుధాకర్,సహాయ కార్యదర్శులుమల్లేపాక.గణేష్,నరాల నరేష్,నరాల నరేష్,నరాల గోపి, పత్తేపురం.రాఖీ.అధికారప్రతినిధులుమాల్లెపాక రవీందర్,నరాల వీరయ్య,ఎం. కొటేష్ మల్లేపాకా కిషోర్మల్లేపాక సుధాకర్మాల్లేపాక.దుర్గయ్య పత్తేపురం ఎల్లయ్యనరాల నాగయ్య.కార్యవర్గ సభ్యులుమల్లేపాక శంభయ్యచింతల కర్ణాకర్ఆటో సతీష్మల్లేపాక నాగార్జున (కళాకారులు)మల్లేపాక సందీప్మల్లెపాక రాజునరాల నరహరిపత్తేపూరం సుధాకర్మల్లేపాక



ప్రదీప్

నరాల చిన నాగయ్యనరాల శ్రీనువుట్కురి ప్రసాద్నరాల బుచ్చీరాములునరాల అబ్బయ్యమల్లేపాక సైదులుఎం.శ్రీను తదితరులు పాల్గొన్నారు

# పలు వార్డులో రేషన్ షాప్‌లో సన్న బియ్యంని పంపిణీ





**- కార్యక్రమాన్ని చేసిన మాజీ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి**

హుజూర్ నగర్ ఏప్రిల్ 1 నిజం చెపుతాం న్యూస్ 25 మరియు 13వ వార్డులోవార్డులో రేషన్ షాప్ లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంను ప్రారంభించిన కోతి సంపత్ రెడ్డి %డ%సులువ చంద్రశేఖర్దేశంలోనే తొలిసారిగా రాష్ట్రంలో రేషన్ కార్డుల దారులకు ఉచితంగా సన్నబియ్యం ఇచ్చే కార్యక్రమం ఉగాది రోజున సీఎం రేవంత్ రెడ్డి సివిల్ సప్లై మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి గార్ల చేతుల మీదుగా పంపిణీ పథకం బ్రహ్మాండంగా ప్రారంభించుకోవడం జరిగింది. దానిలో భాగంగా హుజూర్నగర్ 25వ వార్డు సీతారాం నగర్ లో రేషన్ షాప్ నెంబర్ 29 లో హుజూర్నగర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కోతిసంపత్ రెడ్డి 25వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సులువ చంద్రశేఖర్ 13వ వార్డు మాజీ కౌన్సిలర్ రాజ పలువురు కౌన్సిలర్లు మరియు డీలరు హైమత్తుల పలు నాయకులుచేతుల మీదుగా సన్న బియ్యం పంపిణీ చేసి ప్రారంభించడం జరిగిందఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆహార భద్రత కార్డులు కలిగిన వారికి ఇప్పటివరకు ఇస్తున్న దొడ్డు బియ్యం స్థానంలో సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని సివిల్ సప్లై పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ప్రాతినిధ్య వహిస్తున్న హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో ఈ పథకాన్ని ప్రారంభించుకోవడం గొప్ప విషయమని రాష్ట్రంలోని పేదలందరికీ సన్న బియ్యం ఉచితంగా అందుతాయని, గతంలో దొడ్డు బియ్యం తినేందుకు ఇష్టపడని పేద, మధ్యతరగతి వర్గాల పెద్ద సంఖ్యలో రేషన్ దుకాణాలను తీసుకున్న బియ్యాన్ని దళారులకు విక్రయించడం,లేదంటే డీలర్ల నుంచి అసలు బియ్యం తీసుకోకుండా వారుఇచ్చిన ఎంతో కొంత మొత్తాన్ని తీసుకొని వెళ్లడం జరుగుతుంది, సన్న బియ్యం పంపిణీ పై ఏర్పడిన మంత్రివర్గ ఉప సంఘం పూర్తిస్థాయిలో అధ్యయనం చేసిన తర్వాత దొడ్డు బియ్యం ఇచ్చే కంటే సన్న బియ్యం పంపిణీ చేయడం వల్ల ఉచిత బియ్యం పథకం సద్వినియోగం అవుతుందని వారు నివేదిక ఇవ్వడం జరిగింది. ఈ నేపథ్యంలో సన్నబియ్యం పథకాన్ని లాంఛనంగా ప్రారంభించుకోవడం జరిగిందని, రాష్ట్రంలో ప్రస్తుతం రేషన్ కార్డులకు తోడు ,కొత్త రేషన్ కార్డుల కోసం పెద్ద ఎత్తున దరఖాస్తులు వచ్చాయని వాటిలో 30 లక్షల మంది అర్హులుగా ప్రాథమిక పరిశీలన తేలిందని ,18 లక్షల దరఖాస్తులు ఇప్పటికే ఉన్న కార్డులలో పేర్లు చేర్చడం, జాబితాలో పేర్లు ఉన్న వారికి కూడా సన్న బియ్యం ఇస్తామని వారు తెలియజేసారు ఈ సందర్భంగా రేషన్ చేపల ద్వారా సన్నబియ్యం తీసుకున్న లబ్దిదారులు ,ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు వారు తెలియజేసారుఈ కార్యక్రమంలో డీలర్ కండే వాసవి,కాంగ్రెస్ పార్టీ నాయకులు అబ్దుల్ రజాక్ బాబా, ఆవుల నాగేశ్వరరావు, సుంకర శ్రవణ్ కుమార్, దగ్గుపాటి బాబు రావు, పిల్లి శివ, రామకృష్ణ.బండి నాగేశ్వరరావు.కోడిమెల లక్ష్మణ్, దగ్గుబాటి రమేష్ ,తోట ఉపేందర్ బడేటి లింగరాజు గడ్డం వీరయ్య, పార సాయి నాయుడు ,కలం సంపత్, వల్లపుదాస్ కృష్ణ, పట్టేటి శ్రీకాంత్, కంకణాల పుల్లయ్య మాసనభట్ల కార్తీక్, పెందుర్తి సతీష్ వెన్నం నరసింహారావు, కోడి వినయ్, చొప్పెర నవీన్ తదితరులు పాల్గొన్నారు

# మెగా హెల్పింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉత్తమ సోషల్ వర్కర్ గా జాతీయ ప్రతిభ పురస్కారం

**- బంగారు నంది అవార్డు అందుకున్న గుండెపంగు రమేష్**

**- సన్మానించిన కోదాడ దళిత సంఘ నాయకులు**

రూరల్ న్యూస్ కోదాడ, ఏప్రిల్ 01( నిజం చెపుతాం ) సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ పట్టణ కేంద్రంలో తేదీ. 01-04-2025 న కోదాడ పట్టణంలోని గాంధీనగర్ కమ్యూనిటీ హాలు నందు జాతీయ ప్రతిభా పురస్కారం బంగారు నంది అవార్డును అందుకున్న గుండెపంగు రమేష్ ను ఘనంగా సన్మానించిన కోదాడ పట్టణ దళిత సంఘ నాయకులు,ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు చింతాబాబు మాదిగ, కాంగ్రెస్ పార్టీ నాయకులు గంధం పాండు ల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పలువురు నాయకులు మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుంచి ఎన్నో సామాజిక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్న రక్తదానం, నేత్రదానం, ఎయిడ్స్, పై అవగాహన సదస్సులు వివిధ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్న గుండెపంగు రమేష్ యొక్క సేవలను గుర్తించి మెగా హెల్పింగ్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో జాతీయ ఉత్తమ సోషల్ వర్కర్ గా ఎంపిక చేసి బంగారు నంది అవార్డును అందించినందుకు, వారికి ప్రత్యేక అభినందన తెలుపుతూ, జాతీయ ప్రతిభ పురస్కారం, బంగారు నంది



అవార్డు ను మా సహోదరుడు గుండె పంగు రమేష్ అందుకోవటం నిజంగా కోదాడ పట్టణానికి చాలా గర్వకారణం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ కౌన్సిలర్లు కాంపాటి శ్రీను, గంధం యాదగిరి, ఎమ్మార్పీఎస్ నాయకులు ఏపూరి రాజు, కుడుముల లక్ష్మీనారాయణ, కాంపాటి పుల్లయ్య, కర్ల కాంతారావు, చీమ, శ్రీనివాస్, బచ్చలకూర నాగరాజు, గంధం బంగారు బాబు, కుడుముల రాంబాబు, సోమపొంగు శ్రీను, నెమ్మది. సురేష్, గంధం. శ్రీను, గంధం. జానీ, అమరాబోయిన. గోపి, పిడమర్తి. బాబురావు,మస్తాన్, అన్నేపాక. రమేష్, జంగా. శ్రీను, మరియు ప్రజలు, తదితరులు, పాల్గొన్నారు.

# మేడారం గ్రామం నూతన సీతారామచంద్ర స్వామి దేవాలయంలో విగ్ర ప్రతిష్ట మహోత్సవ పూజా కార్యక్రమాలు ప్రారంభం

నేరేడుచర్ల ఏప్రిల్ 1నిజం చెపుతాం న్యూస్: సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం మేడారం గ్రామంలో నూతనంగా కోటి రూపాయలతోనిర్మించిన సీతారామ చంద్ర స్వామి దేవాలయంలో మంగళవారం వేదమంత్రాలతో భక్తిశ్రద్ధలతో సాంప్రదాయ సిద్ధంగా విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలను ప్రారంభించారు, నేటి నుండి మూడు రోజులపాటు నిర్వహించే ప్రతిష్ట మహోత్సవాల లో భాగంగా మొదటి రోజు నేడు వేద పండితులు ఇరువంటి నరేంద్ర శర్మ, రేవూరి శివకుమార్ శర్మ, ఇరువంటి వెంకట రమణ శర్మ, సత్యనారాయణ శర్మ, జున్నాబట్ల కిషోర్ శర్మల ఆధ్వర్యంలో విఘ్నేశ్వర పూజ, పుణ్యాహ వచనము, గోపూజ, రక్షాబంధనము, దీక్ష ధారణ, పంచాంగవ్యప్రాసన, అగ్ని మదన, అగ్ని ప్రతిష్ట, వాస్తు పూజ, వాస్తు హోమము, పర్యగ్నికరణ, సర్వతోభద్ర మండపారాధనలు, హోమములు, చతుర్వేద పారాయణాలు, విగ్రహాల



ఊరేగింపు, మూలమంత్రాను స్థానములు, మృత్యుగ్రహణ, అంకు రారోపణ, నీరాజన మంత్రపుష్పము, తీర్థ ప్రసాద వినియోగాలు నిర్వహించారు, ఈ పూజా కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పొనుగోటి భుజంగరావు, కార్యదర్శి అరిబండి శ్రీరామయ్య, కోశాధికారి కట్ట శ్రీనివాసరావు, కట్ట రామారావు, కట్ట కృష్ణారావు, అరి బండి చిన్న సీతయ్య, అరి బండి భూషయ్య, పారేపల్లి సత్యనారాయణ, దొంగరి వెంకటేశ్వర్లు, నాగులపాటి శ్రీనివాస్, నల్లమల్ల శ్రీనివాస్, కట్ట ప్రసాద్, కట్టపరమయ్య, కట్ట మధు, నల్లమల రాకేష్, కట్ట చిన్న సీతయ్య, మామిడి నరసయ్య, సాంబయ్య, యర్ర మాద సాగర్, కటికల శీను, అరిబండి సురేష్, యర్ర మాదగిరి, రాచకొండ శ్రీనివాసరావు, అప్పారావు, మామిడి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం

గరిడేపల్లి ఏప్రిల్ 1( నిజం చెపుతాం )గరిడేపల్లి మండలంలోని అన్ని రేషన్ షాపుల్లో సన్న బియ్యం కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా ప్రారంభించారు. మంగళవారం రోజు గరిడేపల్లి లోని రేషన్ షాపుల్లో మండల తాసిల్దార్ బండ కవిత, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి, మాజీ ఎంపీపీ పెండెం సుజాత శ్రీనివాస్ చేతుల మీదుగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అధ్యక్షులు అంజన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా దేశానికి దిక్సూచిగా తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన పేదవాడికి సన్న బియ్యం పథకం లో భాగంగా ఈరోజు షాపుల వద్ద ప్రజల హర్షాతిరేకాల మధ్య వారి ఆనందానికి సంతోషపడుతున్నామని వారు అన్నారు. ఇది చరిత్రలో తిరుగులేని పథకమని కీర్తించారు అప్పన్నపేట, కీతవారిగూడెం, గడ్డిపల్లి, రాయినిగూడెం, కల్వపల్లి, పొనుగోడు, కల్మలచెరువు, సర్వారం తదితర గ్రామాలలో స్థానిక మాజీ సర్పంచులు గ్రామ శాఖ అధ్యక్షులు ఎంతో ఆనంద ఉత్సవాల మధ్య ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు ప్రతి పేదవారు ప్రతి రేషన్ షాపుల ముందు పండగ వాతావరణంలా నెలకొంది. తాజా మాజీ సర్పంచులు మూలగుండ్ల సీతారా%శీ% రెడ్డి, యాదవెల్లి చంద్రా రెడ్డి, సుందరి నాగేశ్వరరావు, ఎస్.కె చాంద్, కటికం రమేష్ అన్ని గ్రామాల ప్రజలు వచ్చి రేషన్ బియ్యం తీసుకెళ్తున్నారు.

## ఉచిత షుగర్, బిపి పరీక్షల శిబిరాల నిర్వహణ ..



నేరేడుచర్ల ఏప్రిల్ 1, నిజం చెపుతాం న్యూస్ :నేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహిస్తున్న ఉచిత షుగర్, బీపీ వ్యాధుల పరీక్షల శిబిరాల సందర్భంగా సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు జీలకర రామస్వామి జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ మధు మాట్లాడుతూ నేడు ప్రపంచవ్యాప్తంగా మానవాళి ఉరుకుల పరుగుల దైనందిన జీవితం, మారుతున్నజీవనశైలితో గణనీయసంఖ్యలో షుగర్, బిపి వ్యాధుల బారిన పడుతున్నారని ఇది ఆందోళన కరమని ప్రపంచ ఆరోగ్య సంస్థ సైతం హెచ్చరించిందని కాబట్టి సమస్త మానవాళి ఇట్టి వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అవగాహన పెంచుకోవాలని ఆరోగ్యకరమైన జీవన విధానం, మంచి ఆహారపు అలవాట్లు కలిగి ఉండాలని,ఒత్తిడి ఆందోళనలను నివారించే శారీరకశ్రమ, వ్యాయామం,యోగ, ధ్యానం సాధనల ద్వారా ఆరోగ్యవంతమైన జీవితం గడపవచ్చని అన్నారు కార్యక్రమంలో కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి ఉపాధ్యక్షులు కుండా సత్యనారాయణ కర్రీ సూర్యనారాయణ రెడ్డి పూర్వ అధ్యక్షులు సుంకరి క్రాంతి కుమార్ కందిబండ శ్రీనివాసరావు సభ్యులు సిహెచ్ పూర్ణచంద్రారెడ్డి చిత్రం విశ్వనాధ్ మూలగుండ్ల వెంకట్ రెడ్డి బసవ కోటేశ్వరరావు సభ్యులు కొణతం కృష్ణారెడ్డి ల్యాబ్ రవి గోపి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో సన్న రేషన్ బియ్యం పంపిణీ







**- పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు.**

**- నేరేడుచర్ల మండల పట్టణంలో సున్న రేషన్ బియ్యం పంపిణీ కార్యక్రమం.**

నేరేడుచర్ల ఏప్రిల్ 1 నిజం చెపుతాం న్యూస్:తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పేదలకు సన్న రేషన్ బియ్యం అందించడంలో ప్రతి ఒక్క తెల్ల రేషన్ కార్డుచేకూరాలనిపౌరసరఫరాల శాఖమంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేద ప్రజలకు సన్నబియ్యం అందించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డాక పేదల సన్న రేషన్ బియ్యం ప్రజలకు అందించాలని ఎంతో కృషి చేసి రాష్ట్ర ప్రభుత్వంపై అదనపు భారం పడుతున్న క్యాబినెట్ మీటింగ్లో ఆమోదించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదలకు సన్నరేషన్ బియ్యం అందించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విజయం సాధించారు. హుజూర్ నగర్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనేప్రథమ స్థానంలో నడిపిస్తున్నారు నేరేడుచర్ల మండల పరిధిలోని మంగళవారం తెల్ల రేషన్ రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న రేషన్ బియ్యం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంఅందించడం జరిగింది. మండలంలోని మేడారం కల్లూరు సోమవారం పెంచికల్ దిన్న దిర్శించర్ల గ్రామాల్లో సన్న రేషన్ బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిన్న వెంకటరెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ బెల్లంకొండ విజయలక్ష్మి వైస్ చైర్మన్ సురేష్ రెడ్డి ప్రారంభించారు. దిర్శించర్ల గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షుడు మోదాల వెంకట సైదులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ సైదిరెడ్డి,మేడారంగ్రామ కమిటీ అధ్యక్షులు కట్టా కృష్ణారావు కట్ట రామారావు పారుపల్లి సత్యనారాయణ మార్కెట్ డైరెక్టర్ రాకేష్,సోమవారం గ్రామం శాఖ అధ్యక్షుడు పెద్దపంగ ప్రవీణ్ మార్కెట్ డైరెక్టర్ సంజీవరెడ్డి అజయ్, మున్సిపాలిటీ పరిధిలోని పదో వార్డు నందు సన్న రేషన్ బియ్యం పంపిణీ సమావేశంలో తాసిల్దార్ సైదులు గౌడ్ మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొణతం చిన్న వెంకటరెడ్డి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల సందీప్ రెడ్డి వైస్ చైర్మన్ సురేష్ రెడ్డి, సన్న రేషన్ బియ్యం పంపిణీ కార్యక్రమం చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని రేషన్ డీలర్లు ప్రతి ఒక్కరు సన్న రేషన్ బియ్యం పథకం కార్యక్రమం ప్రారంభించారుఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ మచ్చ శీను, మాజీ జెడ్పిటిసి రాపోలు నరసయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, వైస్ చైర్మన్ అలక సరిత మాజీ వార్డ్ కౌన్సిలర్లు రణపంగా నాగయ్య, పదో వార్డ్ కౌన్సిలర్ నూకల సుగుణమ్మ,షేక్ బాషా మండల పట్టణయూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇసాక్ వినోద్ ఎస్టీ సెల్ అధ్యక్షులు పాండు నాయక్ కాంగ్రెస్ నాయకులు పాల్వాయి కృష్ణమూర్తి మాజీ సర్పంచ్ ఆకారపు వెంకటేశ్వర్లు జంగిలి వెంకటేశ్వర్లు చింతమల్ల సైదులు కిసాన్ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సన్న రేషన్ బియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గజ్జల కోటేశ్వరరావు కొణతం అప్పి రెడ్డి, రామ్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి పొన్నం సుఖేందర్ గౌడ్ ,ఇంజమూరి శ్రీకాంత్, బంగారు బాబు,కార్తీక్ కాసాని సైదులు, కాసాని శీను, వెంకట్ రెడ్డి, చింతల చెరువు సైదులు పిల్లల మరి హరిబాబు, రమచంద్రారెడ్డి, సైదిరెడ్డి, బుల్లెద్దు నాగరాజు, డీసీఎం నాగరాజు, కాపర్తి యాదగిరి, అమరారపు వీరబాబు, ఇంజమూరి పున్నయ్య, కలీం బాపట్ల రాములు,సైదులు నగేష్ రాము, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,రేషన్ లబ్ధిదారులు,ఆర్పీలు, రేషన్ డీలర్లు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# పేదల ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం

**- పేదల ఆకలి తీర్చే పథకం సన్న బియ్యం పథకం-**

**- ఉగాది ,రంజాన్ తర్వాత సన్న బియ్యం పండగ ప్రారంభమైంది-**

**- సీఎం రేవంత్ రెడ్డి ,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం లకు రుణపడి ఉంటాం-**

**- పండగల సన్న బియ్యం సంబరాలు.... మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు-**



కోదాడ, ఏప్రిల్ 01(నిజం చెపుతాం)పేదల ఆకలి తీర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణం లో సన్న బియ్యం పథకం ప్రారంభించిందని కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు అన్నారు మంగళవారం కోదాడ పట్టణంలోని 29వ వార్డులో రేషన్ డీలర్ రామ్మూర్తి డీలర్ షాపులో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతిగా నిలిచిందన్నారు. చారిత్రాత్మక పథకాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి రాష్ట్ర మంత్రులకు, ఎమ్మెల్యే లకు కృతజ్ఞతలు తెలిపారు. పేదలు సన్న బియ్యం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు ఉగాది రంజాన్ తర్వాత సన్న బియ్యం పండగ వాడ వాడలా ప్రారంభమైందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఒంటి పులి రమా శ్రీనివాస్ సీనియర్ నాయకులు రావెల కృష్ణారావు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# పేదలకు సన్నబియ్యం పంపిణీ చారిత్రాత్మక నిర్ణయం

**- గ్రామ గ్రామాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పాలాభిషేకాలు**

**- హామీల అమలు దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం అని మెచ్చుకుంటున్న జనం**



నిర్మల్ డివిజన్ ప్రతినిధి, ఏప్రిల్ 1(నిజం చెపుతాం)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా దేశ చరిత్రలోనే మొదటిసారి రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి సన్న బియ్యం పంపిణీ అట్టహాసంగా నిర్మల్ జిల్లా లక్ష్మణ చందా మండల కేంద్రంలో నిర్మల్ మార్కెట్ కమిటీ చైర్మన్ సోము భీమారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయాన్ని యావత్ తెలంగాణ ప్రజలు హర్షిస్తున్నారనిఆనాడు సోనియా గాంధి ఆహార భద్రత చట్టం తీసుకువచ్చి ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్టం చేశారని, నేడు రాష్ట్ర ప్రభుత్వం కూడా అదే బాటలో సన్న బియ్యం పంపిణీ చేసి ప్రజల మనలను పొందుతుందని పేదలు తినే సన్న బియ్యం మీద రాజకీయం చేసే బిజెపి, బీఆర్ఎస్ పార్టీలు, వారి ప్రభుత్వాలు ఉన్నప్పుడు ఎందుకు పంపిణీ చేయలేదు ప్రజలకు చెప్పాలని, బిజెపి నాయకులు దేశవ్యాప్తంగా ఈ పథకాన్ని అమలు చేసే విధంగా ప్రధానమంత్రి మోడీని కోరాలని డిమాండ్ చేశారు సమీప భవిష్యత్తులో తొమ్మిది రకాల నిత్యావసర సరుకులను కూడా ప్రజా పంపిణీ వ్యవస్థలో రేషన్ డీలర్ల ద్వారా అందించే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకోబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నిర్మల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఈటెల శ్రీనివాస్, మండల అధ్యక్షులు ఓడ్నాల రాజేశ్వర్, మండల తహసిల్దార్ జానకి, జెడ్పిటిసి ఓస రాజేశ్వర్, సిరాజ్, భూమన్న, అజ్గర్, ముత్యం రెడ్డి, బిట్లు నారాయణ, పోశెట్టి, నాగేష్, వినేష్, సమ్మెట రవి, మరియు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన ఘనంగా సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం





గరిడేపల్లి ఏప్రిల్ 1( నిజం చెపుతాం )గరిడేపల్లి మండలంలోని అన్ని రేషన్ షాపుల్లో సన్న బియ్యం కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా ప్రారంభించారు. మంగళవారం రోజు గరిడేపల్లి లోని రేషన్ షాపుల్లో మండల తాసిల్దార్ బండ కవిత, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి, మాజీ ఎంపీపీ పెండెం సుజాత శ్రీనివాస్ చేతుల మీదుగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అధ్యక్షులు అంజన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా దేశానికి దిక్సూచిగా తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన పేదవాడికి సన్న బియ్యం పథకం లో భాగంగా ఈరోజు షాపుల వద్ద ప్రజల హర్షాతిరేకాల మధ్య వారి ఆనందానికి సంతోషపడుతున్నామని వారు అన్నారు. ఇది చరిత్రలో తిరుగులేని పథకమని కీర్తించారు అప్పన్నపేట, కీతవారిగూడెం, గడ్డిపల్లి, రాయినిగూడెం, కాల్వపల్లి, పొనుగోడు, కల్మలచెరువు, సర్వారం తదితర గ్రామాలలో స్థానిక మాజీ సర్పంచులు గ్రామ శాఖ అధ్యక్షులు ఎంతో ఆనంద ఉత్సవాల మధ్య ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు ప్రతి పేదవారు ప్రతి రేషన్ షాపుల ముందు పండగ వాతావరణంలా నెలకొంది. తాజా మాజీ సర్పంచులు మూలగుండ్ల సీతారా%శీ% రెడ్డి, యాడవెల్లి చంద్రా రెడ్డి, సుందరి నాగేశ్వరరావు, ఎస్.కె చాంద్, కటికం రమేష్ అన్ని గ్రామాల ప్రజలు వచ్చి రేషన్ బియ్యం తీసుకెళ్తున్నారు.

# రాచాపూర్ గ్రామస్తులు డిసిసి అధ్యక్షులు శ్రీహరి రావు కి వినతి పత్రం అందజేత

**- శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం పునర్నిర్మాణం గురించి విన్నపం.**

నిర్మల్ డివిజన్ ప్రతినిధి, ఏప్రిల్ 1,(నిజం చెపుతాం)నిర్మల్ జిల్లా లక్ష్మణ చందా మండలంలోని రాచాపూర్ లో అతి పురాతనమైన ఆంజనేయ స్వామి దేవాలయము కలదు. అట్టి దేవాలయం నందు ప్రతి మంగళవారం శనివారం రోజున గ్రామానికి చెందిన భక్తులు మరియు ప్రజలు ఎక్కువ సంఖ్యలో వచ్చి పూజలు నిర్వహించడం జరుగుతుంది. కానీ అట్టి ఆంజనేయ స్వామి దేవాలయం ప్రస్తుతం శిథిలావస్థలో అనగా పైన స్లాబ్ పెచ్చులు ఊడిపోతున్నాయి. అట్టి దేవాలయం శిథిలావస్థలో ఉన్నందున భక్తులు దేవాలయానికి రావడానికి భయపడుతున్నారు. అట్టి దేవాలయం గురించి పునర్నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయించగలరని రాచాపూర్ గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు కలసి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు కి మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ ఏఎంసి వైస్ చైర్మన్ ఈటెల శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్నాల రాజేశ్వర్, నాయకులు గాజుల




రవికుమార్, మరియు గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు పుట్టి చిన్నయ్య, బూసి రాకేష్, ఇర్ల ముత్యం, చిట్యాల రమేష్, నాయుడు రాజశేఖర్, ముజ్జిగ నరేష్, మల్లెపోయిన రాములు, శాతం చిన్న గంగన్న, రాందేనీ భీమేష్, బన్నెబోయిన పోశెట్టి మరియు తదితరులు పాల్గొనడం జరిగింది

# సన్న బియ్యం పంపిణీ పేదలకు వరం

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఏప్రిల్ 01 (నిజం చెపుతాం)ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతోనే సన్న బియ్యం పథకం. నిర్మల్ రూరల్ మండలం భాగ్యనగర్ గ్రామం లో నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి మంగళవారం కార్యక్రమం ప్రారంభించారు. రాష్ట్రంలో సన్న బియ్యం పథకం అమలు పేదలకు వరమని భీమ్ రెడ్డి పేర్కొన్నారు

సీఎం రేవంత్ రెడ్డి చొరవతోనే రాష్ట్రంలో పేదలకు సన్న బియ్యం పథకం అమలు జరిగిందన్నారు. నిర్మల్ నియోజకవర్గం వ్యాప్తంగా సన్న బియ్యం పథకం కింద లబ్ధిదారులకు ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున బియ్యం పంపిణీ కార్యక్రమం మంగళవారం భీమ్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో నిర్మల్ మాజీ వైస్ ఎంపీపీ విలాస్ ,కుంట పద్మాకర్ ,నెలయిపేట మాజీ సర్పంచ్ సాయన్న ,తదితరులు పాల్గొన్నారు.



# సన్న బియ్యం పంపిణీ ద్వారా పేదలకు మరింత లాభం

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఏప్రిల్ 01 (నిజం చెపుతాం) మంగళవారం నిర్మల్ పట్టణంలోని ఆదర్శనగర్ రేషన్ దుకాణంలో జిల్లా కలెక్టర్ పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి నిరుపేదకు లాభం చేకూర్చే విధంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిందని అన్నారు. ప్రభుత్వం పంపిణీ చేసే ఫోర్టిఫైడ్ రేషన్ బియ్యం లో అత్యధిక విలువ గల పోషకాలు, విటమిన్లు ఉంటాయని, వీటి ద్వారా రక్తహీనత, జీర్ణ సమస్యలు రాకుండా ఉంటాయని తెలిపారు. రేషన్ బియ్యాన్ని ప్రజలు ఎవరు దళారులకు అమ్మవద్దని తెలిపారు. రేషన్ కార్డు లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున ప్రభుత్వం ఉచితంగా అందజేస్తుందన్నారు. ఈ సన్నబియ్యాన్ని ప్రజలంతా వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.



ఈ కార్యక్రమంలో పట్టణ తహసిల్దార్ రాజు, పౌరసరఫరాల శాఖ అధికారులు, డీలర్ అసోసియేషన్ సభ్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ పేదలకు వరం





**- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతోనే సన్న బియ్యం పథకం,**
**- ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 1 (నిజం చెబుతాం) రాష్ట్రంలో సన్న బియ్యం పథకం అమలు పేదలకు వరమని ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి , ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి చొరవతోనే రాష్ట్రంలో పేదలకు సన్న బియ్యం పథకం అమలు జరిగిందన్నారు. ఉప్పల్ నియోజకవర్గం వ్యాప్తంగా సన్న బియ్యం పథకం కింద లబ్ధిదారులకు ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున బియ్యం పంపిణీ కార్యక్రమం మంగళవారం పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఉప్పల్ భరత్ నగర్ లో మల్ మైసమ్మ దేవాలయం దగ్గర బియ్యం పంపిణీ కార్యక్రమంలో ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి ,ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియమ్మ, రాహుల్ గాంధీ ఆలోచనలతో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ రంగాలలో సువర్ణ పాలనను సీఎం రేవంత్ రెడ్డి అందిస్తున్నారని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. పేదలు కూడా సంపన్నులతో సమానంగా సన్న బియ్యం తినే విధంగా సన్న బియ్యంను అందించాలనే గొప్ప ఆలోచన సీఎం రేవంత్ రెడ్డి చేసి ఉగాది పర్వదినాన పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు బాకారం లక్ష్మణ్ లింగంపల్లి రామకృష్ణ ,బజార్ జగన్నాథ్ గౌడ్,దేవి రెడ్డి,పాశికంటి నాగరాజ్, సల్ల ప్రభాకర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఈగ శంకర్, గొర్రె మహేష్, కోమటి రెడ్డి కృష్ణారెడ్డి, నాగారం వెంకటేష్, పూజారి హనుమంతు, మహంకాళి రాజు,రామ్ రెడ్డి,ప్రేమ్, సుఖ జీవన్, బొడిగ మల్లేష్, బకరం అరుణ్, బజార్ నవీన్ గౌడ్,ప్రశాంత్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, హరిబాబు ,కావాలి రామ్ ,రంగుల శేఖర్ ,బచ్చ రాం పాల్గొన్నారు

# చలో ఉప్పల్ స్టేడియం, ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, ఆకారపు అరుణ్ పటేల్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఏప్రిల్ 1 ( నిజం చెపుతాం)ఐపీఎల్ టికెట్స్ అమ్మకాల్లో భారీ అక్రమాలు.. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ టికెట్స్ ను బ్లాక్ మార్కెట్ లో అమ్ముకుంటున్నది.అక్షర స్కూల్ యాజమాన్యం టికెట్స్ కు అక్రమంగా అమ్మకాలు చేస్తుందిక్రికెట్ అభిమానులను హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ తీవ్ర నిరాశలకు గురి చేసింది.హెచ్. సి.ఏ వైఖరి నిరసిస్తూ రేపు ఉప్పల్ క్రికెట్ స్టేడియం ముందు హెచ్ సి ఏ చైర్మన్ జగన్ మోహన్ రావు దిష్టిబొమ్మ దహనం,బుధవారం ఉదయం 10 గంటలకు ఉప్పల్ స్టేడియంలో ముట్టడించనున్న యూత్ కాంగ్రెస్ ఉదయం 10 గంటలకు ఉప్పల్ స్టేడియం చేరుకోనున్న ఉప్పల్ యువజన కాంగ్రెస్ నాయకులు

# చిల్కానగర్ రేషన్ షాపులలో, సన్న బియ్యం పంపిణీ





**- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతోనే సన్న బియ్యం పథకం,**
**- ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 1 (నిజం చెపుతాం) రాష్ట్రంలో సన్న బియ్యం పథకం అమలు పేదలకు వరమని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి చొరవతోనే రాష్ట్రంలో పేదలకు సన్న బియ్యం పథకం అమలు జరిగిందన్నారు.ఉప్పల్ నియోజకవర్గం వ్యాప్తంగా సన్న బియ్యం పథకం కింద లబ్ధిదారులకు ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున బియ్యం పంపిణీ కార్యక్రమం మంగళవారం పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా చిలుకా నగర్ లో బియ్యం పంపిణీ కార్యక్రమంలో పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియమ్మ, రాహుల్ గాంధీ ఆలోచనలతో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ రంగాలలో సువర్ణ పాలనను సీఎం రేవంత్ రెడ్డి అందిస్తున్నారని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. పేదలు కూడా సంపన్నులతో సమానంగా సన్న బియ్యం తినే విధంగా సన్న బియ్యంను అందించాలనే గొప్ప ఆలోచన సీఎం రేవంత్ రెడ్డి చేసి ఉగాది పర్వదినాన పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రాజేష్ ముదిరాజ్ , రఘుపతి రెడ్డి ,బజారు జగన్నాథ్ గౌడ్ ,కొంపల్లి బాలరాజ్ ,ఆగం రెడ్డి బొమగోని దాస్ గౌడ్,అమరేశ్వరి బల్వంత్ రెడ్డి ,నల్లవెలి మహేందర్ ముదిరాజ్ ,సుశీల,రాధాకృష్ణ, శ్రీరాములు, జంగయ్య,జగదీష్, సుభారావు, రాము గౌడ్, గణేష్, శంకర్,హసన్, శివ, అమర్, సత్యం, సోనూ,కిరణ్, సురేష్. గుప్త, ఎండీ అఫ్జల్,వి రమేష్,ఎండీ మనన, రఘు, రాజేష్,శ్రీనివాస్, గీత, శోభా రెడ్డి, హేమలత,జ్యోతి ,విజయ, సంధ్య , సునీత,పాల్గొన్నారు

# ప్రజాసంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**- పీర్జాదిగూడలో సన్న బియ్యం పంపిణీ చేసిన తుంగతుర్తి రవి,**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ఏప్రిల్ (నిజం చెపుతాం)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లో ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు సన్న బియ్యాన్ని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలోని సబ్బండ వర్గాలకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను రేవంత్ సర్కార్ నెరవేరుస్తుందని,ప్రతిపక్షాలు ప్రతి విషయాన్ని రాద్ధాంతం చేయడం వారు 10 ఏళ్లలో చేసింది ఏమీ లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు శ్రీలత బద్రునాయక్,కాంగ్రెస్ నాయకులు వంగూరి పరమేష్,కొల్తూరి సాయి,ఉమేష్ రెడ్డి,జోగు సోమయ్య, మహేశ్వరప్ప, సాయి,అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ సి యు కాపాడాలని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కు బిజెపి ఎంపీల వినతి పత్రం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ఏప్రిల్ ఒకటి (నిజం చెపుతాం) ఎకలాజికల్ సెన్సిటివ్ జోన్ అయిన (హెచ్ సి యు) భూములను కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రియల్ ఎస్టేట్ కంపెనీలకు అమ్మాలని చూస్తుందని, గతంలో తెరాస ప్రభుత్వం కూడా ప్రభుత్వ భూములను అమ్మినట్టే ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కూడా అదే బాటలో పని చేస్తుందని, ఈ విషయంలో కల్పించుకొని ( హెచ్ సి యు ) భూములను కాపాడాలని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను తెలంగాణ నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులు, బిజెపి ఎం.పి.లతో కలిసి వినతి పత్రం ఇచ్చారు తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ నుండి నిజ నిర్ధారణ కమిటీ కూడా ఏర్పాటు అయ్యింది. మా నాయకులను, విద్యార్థులను అన్యాయంగా అరెస్టు చెయ్యడం ఖండిస్తున్నాం. ఈ కార్యక్రమంలో తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్, పార్లమెంట్ సభ్యులు విశ్వేశ్వర్ రెడ్డి, నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు అరవింద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# ఉచిత ఆవుపాల సరఫరా కార్యక్రమం ఏనుగు సుదర్శన్ రెడ్డి





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 1 (నిజం చెపుతాం)జవహర్ నగర్ మునిసిపల్ కార్పొరేషన్ పరిదిలో ఉచిత ఆవుపాల సరఫరా కార్యక్రమం హిందూ సేవ సమితి గోశాల భానుకృష్ణ నేత అద్వర్యంలో నిర్వహించభాడుతున్న ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జీ ఏనుగు సుదర్శన్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మ పాల తర్వాత అంతే స్వచమైనపాలు ఆవుపాలు అని పెరుకొన్నారు, దయచేసి అందరు గోమాత ను పూజిస్తూ సనాతనధర్మాన్ని కాపాడాలని అన్నారు గో సంరక్షణ కోసం ఎటువంటి సహాయం చేయడానికైనా మేము సిధంగా ఉన్నమని హామీ ఇచ్చారు.

# తండ్రి ఆర్టీసీ కండక్టర్- బిడ్డ కాబోయే డిప్యూటీ కలెక్టర్

నారాయణపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 01 ( నిజం న్యూస్)నారాయణపేట జిల్లాలో కుర్వాగేరికి చెందిన సల్ల శ్రీనివాస్, వసుంధరల కుమార్తె వీణ నిన్న ప్రకటించిన గ్రూప్-1 ఫలితాల్లో 484.5 మార్కులతో ఘనవిజయం సాధించి రాష్ట్ర స్థాయిలో 118వ ర్యాంకు, ఎస్టీ కేటగిరీలో మల్టీ జోన్-2 లో మూడో ర్యాంకు కైవసం చేసుకున్నారు. ఆమె మొదట 2024లో గురుకుల కళాశాల డిగ్రీ లెక్చరర్ గా ఎంపికైంది. తరువాత 2025లో టీ స్ పి యస్ సి జూనియర్ లెక్చరర్ గా ఎంపికై ప్రస్తుతం హైదరాబాద్ లోని గోల్కొండ బి జె ఆర్ మహిళా కళాశాలలో విధులు నిర్వర్తిస్తున్నారు.జీవితంలో ముందుకు సాగడానికి సామాజిక వెనుకబాటుతనం ఏమాత్రం అడ్డంకి కాబోదని ఆమె తన విజయంతో నిరూపించారు.



# ఎలివేటెడ్ కారిడార్ పనుల్లో జాప్యం ఏప్రిల్ 4న శాంతియుత నిరసన..



**- పలుమార్లు మంత్రి పర్యటన, త్వరలో పూర్తి చేస్తామన్న మంత్రి**
**- అసెంబ్లీలో ఎమ్మెల్యే ప్రస్తావన, కనీసం రోడ్డు అయినా వేయమన్న బండారి లక్ష్మారెడ్డి,**
**- అయినా జాప్యం చేస్తున్న ప్రభుత్వం,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 1 (నిజం చెపుతాం)ఉప్పల్-నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ (ఫ్లైఓవర్) నత్త నడకన నడుస్తున్న పనులకు వ్యతిరేకంగా ఈనెల 4న ఉప్పల్ గాంధీ బొమ్మ వద్ద జరుగు శాంతియుత నిరసన కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉప్పల్ గ్రామ పెద్దలు, వర్తక సంఘం వారు, అన్ని పార్టీల నాయకులు కలసి పాల్గొని సన్నాహాలు చేయదలచిన సందర్భంగా ముందుగా ఈ ఎలివేటెడ్ కారిడార్ పనుల విషయంలో నిరసన కార్యక్రమం చేయాలని ముందుకొచ్చిన వారికి ధన్యవాదాలు తెలియజేసిన మేకల మధుసూదన్ రెడ్డి, మేకల హనుమంత్ రెడ్డి,బజారు జగన్నాథ్ గౌడ్,గోనె అర్జున్ రెడ్డి, బిక్కుమల్ల రమేష్,గిరి రామకృష్ణ,అదేవిధంగా గ్రామ పెద్దలు వివిధ పార్టీల నాయకులు వర్తక సంఘం వారు, వారి సలహాలు తెలియజేస్తూ ఎట్టి పరిస్థితుల్లో 4వ తారీకు జరుగు నిరసన కార్యక్రమాన్ని పెద్ద సంఖ్యలో ఉప్పల్ ప్రజలను ఏకం చేసి విజయవంతం చేయాలని అందరూ ముక్తకంఠంతో తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దుబ్బ నరసింహారెడ్డి, మేకల శివారెడ్డి, బిజెపి నాయకులు షామీర్పేట్ ధర్మారెడ్డి, మహంకాళి లక్ష్మణ్ ముదిరాజ్, శ్రీనివాస్ శర్మ, ఫణీంద్ర, నర్సిరెడ్డి, మేకల దయాసాగర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు నేర్ధం భాస్కర్ గౌడ్, జల్లి మోహన్, పూడూరి జితేందర్ రెడ్డి, పంగా మహేందర్ రెడ్డి, బింగి భరత్ గౌడ్, పంగరాజేశ్వర్ రెడ్డి, పోగుల సోమిరెడ్డి, సత్యరాజ్ గౌడ్, కాయ హనుమంత్, ముదిగొండ జగన్, నవీన్ గౌడ్, నరేంద్ర చౌదరి, జహంగీర్.గ్రామస్తులు జగదీశ్వర్ రెడ్డి, మేకల రామ్ రెడ్డి, మేకల సంతోష్ రెడ్డి, మహంకాళి నరసింహ ముదిరాజ్, కల్లూరి వేణు, గిరి చక్రధర్,సుప్రీత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీతో పేదలకు అసలైన పండుగ



కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం ఏప్రిల్ 01( నిజం న్యూస్)నిజాంసాగర్ మండల కేంద్రంలో వెలుగనూరు గ్రామంలో శ్రీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెరువుతోని సన్న బియ్యం పథకం మరియు జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు ఆదేశాల మేరకు వెల్గనూరు గ్రామంలో బడుగు బలహీన వర్గాలకు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న వెలగనూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కయ్యం వీరారెడ్డి అనంతరం మాట్లాడుతూ రేవంత్ రెడ్డి చొరవ తోని రాష్ట్రంలో పేదలకు సన్న బియ్యం పథకం అమలు జరిగిందన్నారు మరియు ఉపాధ్యక్షులు నాట్కరి రాజారాం గ్రామ యూత్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సంపత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాణిక్యం మెయి నుద్దిన్ గట్టు గల విట్టల్ రేషన్ డీలర్ నాటకరి మానస మరియు గ్రామ పెద్దలు గ్రామ యువకులు పాల్గొన్నారు

# ఉప్పల్ మినీ శిల్పారామం లో ఉగాది వసంతోత్సవాలు,,




మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 1 (నిజం చెపుతాం)ఉప్పల్ మినీ శిల్పారామం లో ఉగాది వసంతోత్సవాల ముగింపు ఉత్సవాల సందర్భంగా మంగళవారం కరుణ శ్రీ శిష్య బృందం చే కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. మూషిక వాహన, థారిత ఝేమ్, ఝేమ్ ఝే తనను, తాండవ నృత్యకారి, గరుడ గమన, వినరో భాగ్యము, చక్కని తల్లికి, భజమానస, విన్నపాలు వినవలె, జతిస్వరం, ఒకపరి కొకపరి, భో శంభో , పలుకే బంగారమాయెనా, హిమగిరి తనయ అంశాలను సుధేక్ష, లాలిత్యసాయి, తన్మయి, అన్విసందన, చిన్మయి, ఆయుషి, శాన్వి, లహరి, యోచన, శ్రద్ధ, శ్లోక, అక్షయ, తేజస్విని మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.